Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly
సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను
వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు
అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 242 | హైదరాబాద్ | గురువారం 16 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# రాష్ట్రంలో 'సర్' పొడిగింపు




## ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువు

### ఆగస్టు 10న ఓటర్ల ముసాయిదా జాబితా.. అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా విడుదల

హైదరాబాద్, జూలై 15 : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) పొడిగించింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ ను ఎన్నిక సంఘం బుధవారం ప్రకటించింది. వచ్చే ఆగస్టు 3వ తేదీ వరకు ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించనున్నట్లు ఈసీఐ తెలిపింది. ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన విడుదల చేయనుంది. ఆగ స్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ చేపట్టనుంది. అక్టోబర్ 10వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించనుంది. అక్టోబర్ 12న తుది ఓటర్ జాబితాను ప్రచురించనుంది.

**పొడించాలని విజ్ఞప్తులు..**

సర్ గడువును పొడిగించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా విజ్ఞప్తి చేశాయి. రాష్ట్రంలో ఎన్నికల సవరణ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డిని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాయకులు రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లగా.. వారు కేంద్ర ఎన్నికల సంఘానికి అభ్యర్థనలను పంపారు. ఈ క్రమంలోనే షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో ఎస్ఐఆర్ గడువు జూలై 25 వరకు ఉండగా, రాజకీయ పార్టీల అభ్యర్థనల మేరకు గడువును ఆగస్టు 3 వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సవరించిన సర్ షెడ్యూల్‌ను రాజకీయ పార్టీలకు తెలియజేయాలని ఈసీఐ జారీచేసిన ఆదేశాల్లో స్పష్టంచేసింది. అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 'సర్' గడువును ఈనెల 24 వరకు పొడిగించిన విషయం తెలిసిందే.

**సవరించిన షెడ్యూల్..**

ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ - ఫారాలు స్వీకరణ, ఆగస్టు 10న మూసాయిదా - ఓటర్ల జాబితా ప్రకటన, ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ - 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 10న అభ్యంతరాల - పరిష్కారం, అక్టోబర్ 12న తుది - ఓటర్ జాబితా విడుదల



## జీతాల్లో కోతలేనా.. హెల్త్ కార్డులు ఎక్కడ?

### మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు జూలై 15 నుంచే హెల్త్ కార్డులు జారీ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మాట తప్పిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్‌రావు విమర్శించారు. పథకం అమలుకు మార్గదర్శకాలను విడుదల చేయకపోవడం, నెట్‌వర్క్ ఆస్పత్రులతో పూర్తిస్థాయి ఒప్పందాలు లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పథకం అమలు చేయకుండానే ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు, పెన్షన్ల నుంచి రెండు నెలలుగా 1.5 శాతం ప్రీమియం కోత విధించడం

- మిగతా 2వ పేజీలో




# అమెజాన్‌తో ఫ్యూచర్

## ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆకర్షించడానికి దోహదపడుతుంది

### అమెజాన్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

- ఈ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించాలి..
- 60 వేల కోట్లు కాదు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టాలి
- ఈ స్థాయి పెట్టుబడులు వస్తేనే 2034కి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యం
- పరిశ్రమలకు అవసరమైన వసతుల ఏర్పాటుకు, అనుమతులివ్వడానికి సిద్ధం
- ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల కోసం భూములు త్యాగం చేసిన రైతులను గుర్తుంచుకుంటామన్న సీఎం

రంగారెడ్డి జిల్లా/ హైదరాబాద్: రాష్ట్రంలో అమెజాన్ లాంటి సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఫ్యూచర్ సిటీలో ఇతర కంపెనీలు, పరిశ్రమల ఏర్పాటుకు దోహద పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్--500 కంపెనీలను ఆకర్షించడానికి ప్రధాన పరిశ్రమగా అమెజాన్ దోహదపడుతుందని అన్నారు. ఈ సంస్థ తన కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ నూతన డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. '2025 డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించాం. 108 దేశాలకు చెందిన 3 వేల మంది వివిధ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సు సందర్భంగా రూ.60 వేల కోట్ల పెట్టుబడి

- మిగతా 2వ పేజీలో



# భారత్‌పై 100% సుంకాలు!

### రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ, అజర్‌బైజాన్‌పై గరిష్ట సుంకాలు

### ఆర్థిక బంకర్ బిల్లుకు అమెరికా మార్పులు

వాషింగ్టన్, జూలై 15: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా తదితర దేశాలపై సుంకాలు వేయడం, ఉక్రెయిన్ జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యా పై ఐదు దేశాలతో ఒత్తిడి చేయించడమే ల క్ష్యంగా అమెరికా వ్యూహరచన చేస్తోంది. మరోపక్క రష్యా ఇంధనం నుంచి అతిపెద్ద కొనుగోలుదారులైె చైనా, భారత్‌ను దూరం చేయడానికి కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఆర్థిక బంకర్ బిల్లుకు అమెరికా మార్పులు చేర్పులు చేసింది. ఈ బిల్లు అములలోకి వస్తే భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ,

- మిగతా 2వ పేజీలో



## రైతుల సంక్షేమానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

- ఎరువులపై సబ్సిడీ కొనసాగిస్తూ క్యాబినెట్ నిర్ణయం
- 12 ఏళ్లలో తెలంగాణ రైతన్నలకు యూరియాపై రాయితీ ద్వారా రూ.89,729 కోట్ల ప్రయోజనం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



# దద్దరిల్లిన ఇరాన్

### అమెరికా ఏకదాటిగా ఏడు గంటలు దాడులు

### ఏడుగురు సైనికులు మృతి..

### 260 మందికి గాయాలు

### గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకారదాడులు

టెహ్రాన్, జూలై15: అమెరికా దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. మంగళవారం రాత్రి నుంచి ఏడు గంటల పాటు ఇరాన్‌పై అమెరికా ఏకదాటిగా దాడు లు చేసింది. హర్మూజ్ జలసంధి, ఇరాన్ తీరప్రాంతాల సమీపంలోని సైనిక, నౌక, వైమా నిక స్థావరాలు, రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులతో ఢీకొట్టింది. హోర్ముజ్ తీరంలోని ఇరాన్ గ్రేటర్ తున్బ్ ద్వీపంపై గంటన్నర పాటు బాంబులతో విరుచుపడింది. అలాగే 388వ మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీ బ్రిగేడ్ బ్యారక్స్‌పై కూడా క్షిఫణులను వేసింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అమెరికా

- మిగతా 2వ పేజీలో




-2లో

# ప్రభుత్వ బడుల్లో ప్రపంచ భాషలు

## విదేశీ విద్యా వ్యవస్థలపై ఉపాధ్యాయులతో అధ్యయనం

- దేశ, రాష్ట్ర భవిష్యత్ తరగతి గదిలోనే ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది
- ఆగస్టు 15లోగా విద్యార్థులందరికీ 9 రకాల వస్తువులతో ఎడ్యుకేషన్ కిట్
- కొత్తకోటలో బాలికల స్కూల్ భవనం ప్రారంబోత్సవంలో సీఎం రేవంత్



# ఆదిలాబాద్ సీసీఐని తెరవండి

## కేంద్రం సానుకూలం.. రాష్ట్రం ఎందుకు మౌనం?

- 6 వేల కుటుంబాలను రోడ్డున పడేయొద్దు
- సీసీఐని తెరిచేదాకా పోరాటం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-2లో

## జీతాల్లో కోతలేనా.. హెల్త్ కార్డులు ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

మోసమేనని మండిపడ్డారు. డేట్లు, డెడ్‌లైన్లు మారుతున్నాయే తప్ప హెల్త్ కార్డులు మాత్రం అందడం లేదని ఒక ప్రకటనలో హరీశ్‌రావు విమర్శించారు. ఉద్యోగులకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. 30 నెలలు గడిచినా పీఆర్సీ, ఆరు డీఏలు, సీపీఎస్ రద్దు, హెల్త్ స్కీం అమలుపై ప్రభుత్వం ముందడుగు వేయలేదన్నారు. హెల్త్ కార్డులు జారీ చేసి, పథకం అమలు కాకముందే వసూలు చేసిన ప్రీమి యం మొత్తాన్ని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని, లేదంటే బీఆర్ఎస్ ఉద్యమం చేపడుతుందని హరీశ్ హెచ్చరించారు.

# రైతుల సంక్షేమానికి కేంద్రం అధిక ప్రాధాన్యం

### కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

దిల్లీ: అంతర్జాతీయ సంక్షోభాల నడుమ కూడా రైతుల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.1,51,709 కోట్లతో యూరియా సబ్సిడీ పథకాన్ని కొనసాగిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆయన బుధవారం దిల్లీలో ఓ ప్రకటన విడుదల చేశారు. "సబ్సిడీ కొనసాగింపు నిర్ణయం వల్ల తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది అన్నదాతలకు మేలు జరుగుతుంది. కొవిడ్, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ప్రస్తుత పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు భారీగా పెరిగినా, దేశంలో రైతులపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా కేంద్రం బాధ్యత తీసుకుంది. వ్యవసాయ సీజన్లకు అనుగుణంగా ఎరువులను అందుబాటులో ఉంచుతోంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### ఎరువుల రంగంలో స్వయం సమృద్ధి దిశగా..

"45 కిలోల యూరియా బస్తాను సబ్సిడీపై రూ.267కే అందిస్తున్నాం. అసలు ధర రూ.1,967 కాగా... కేంద్రం ఒక్కో బస్తాపై రూ.1,680 భారాన్ని భరిస్తోంది. 2014–15లో దేశీయంగా సుమారు 225 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి ఉండగా కొత్త యూరియా ప్లాంట్ల ప్రారంభంతో 2024–25 నాటికి ఉత్పత్తి 306.7 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. 2015లో నేషనల్ యూరియా పాలసీని తీసుకొచ్చి.. మూతపడిన యూరియా కర్మాగారాలను పునరుద్ధరించి, కొత్త ప్లాంట్లు ప్రారంభించడం ద్వారా దేశాన్ని ఎరువుల రంగంలో స్వయం సమృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకెళ్తోంది. ఏడాదికి 12.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి లక్ష్యంతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.6,400 కోట్లతో పునరుద్ధరించాం. ఇది తెలంగాణ రైతులకు ఎంతో ఉపయోగపడుతోంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

"గత పన్నెండేళ్లలో యూరియాపై సబ్సిడీ రూపంలో తెలంగాణ రైతులు సుమారు రూ.89,729 కోట్ల మేర లబ్ధిపొందారు. రెండెకరాలున్న రైతుకు ఏడాదికి రూ.25,360 లబ్ధి చేకూరుతోంది. కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఏడాదికి పెట్టుబడి సాయంగా రూ.6 వేలు అందిస్తోంది. రెండూ కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.31,360 ప్రయోజనం చేకూరుతోంది. జై కిసాన్ నినాదానికి అసలైన అర్థాన్ని అందించేలా కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోంది" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## భారత్‌పై 100% సుంకాలు!

(మొదటి పేజీ తరువాయి)

అజర్‌బైజాన్‌పై 100 శాతం సుంకాలను విధించ నుంది. ఈ ఐదు దేశాలకే సవరించిన బిల్లు వర్తించనుంది. అలాగే అధ్యక్షుడికి విశేష అధికారాలను ఇవ్వనుంది. ఉక్రెయిన్ జరుగుతో న్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఆయా దేశాలపై ప్రతిపాదిత సుంకాల గరిష్ఠ పరిమితిని 500 శాతం నుం చి 100 శాతానికి అమెరికా తగ్గించింది. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇందన ప్రాజెక్టులు లక్ష్యంగా చేసుకొని బిల్లును తీసుకువచ్చారు. ఇప్పుడు సవరించిన ఈ బిల్లుకు అధికార, ప్రతిపక్ష సభ్యుల నుంచి మద్దతు లభించింది. ఇటీవల మృతి చెందిన సెనెటర్ లిండ్సే గ్రాహమ్.. ఈ 'శాక్షనింగ్ రష్యా యాక్ట్'ను ప్రతిపాదించారు. రష్యా చమురు దిగుమతులు చేసుకొనే దేశాలపై అధ్యక్షుడు ట్రంప్‌నకు అసాధారణస్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది. ఆ టారిఫ్‌లు 500 శాతం వరకు ఉండాలని ప్రతిపాదించారు. అప్పట్లో దీనిని ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌లో పుతిన్ సృష్టిస్తున్న రక్తపాతానికి భారత్, చైనా, బ్రెజిల్ పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నాయని అప్పట్లో గ్రాహమ్ ఆరోపించారు. ఇకపై ఆ దేశాలు రష్యా నుం చి చమురు కొనుగోలు చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందన్నారు. అయితే ఇప్పు డు చేసిన సవరణలు కూడా మిత్రదేశాలకు అనుకూలంగా ఉండటం గమనార్హం. ఈ సుంకాలు అమల్లోకి వస్తే ముడిచమురు కొనుగోలు చేస్తోన్న ప్రధాన దేశాలు చైనా, ఇండియా, స్లొవేకియా, హంగరీ, అజ్బజాన్ లక్ష్యంగా మారనున్నాయి. రష్యా సహజ వా యువును దిగుమతి చేసుకునే అతిపెద్ద దేశాలలో చైనా, ఫ్రాన్స్, జపాన్, హంగరీ, బెల్జి యం ఉన్నాయి. రష్యా సహజ వాయువు ఎగుమతులలో 15% కంటే తక్కువ దిగుమతి చేసుకుంటూ, ఆ సరఫరాలను తగ్గించ డానికి చర్యలు తీసుకుంటోన్న కొన్ని దేశాల కు ఈ బిల్లులో మినహాయింపులు ఇచ్చారు. ఈ నిబంధన జపాన్, ఫ్రాన్స్ ప్రయోజనం చేకూర్చనుంది. అయితే పశ్చిమాసియా ఉద్రిక్తల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచ మురు ధరలు మరోసారి భగ్గుమంటున్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరాలో ఇ బ్బందులు కలగకుండా ఉం డేందుకు రష్యా ముడిచమురుపై అమెరికానే మినహాయింపులు ఇచ్చింది. ఇప్పుడు వాటి ని తొలగించే పనిలో ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో.. మాస్కోను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేయడానికి, భారత్ వంటి పెద్ద దిగుమతి దేశాలను రష్యా చమురుపై దూరం చేయడానికి అమెరికా ఈ చర్యలు చేపట్టింది.

# దద్దరిల్లిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

దాడుల్లో 388వ మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీ బ్రిగేడ్ బ్యారక్స్ ధ్వంసమైందని ఇరాన్ తెలిపింది. ఏడుగురు సైనికులు మృతి చెందారని, 260 మందికిపైగా గాయాలయ్యాని ఐఆర్‌జీసీ ప్రకటించిం ది. మరోవైపు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. మరోవైపు ఇరాన్ చర్చలకు రాకపోతే మరిన్ని దాడులు చేస్తామని, ఆ దేశాన్ని సర్వనాశనం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అమెరికా బుధవారం రాత్రి ఏడు గంటల వ్యవధి లో డజన్ల కొద్దీ లక్ష్యాలపై వరుస దాడులు చేసిందని సైనిక సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఆ తర్వాత, పగటిపూట ఇరాన్‌పై దాడులను పునఃప్రారంభించింది. హోర్ముజ్ జలసంధిలో నౌకలపై టెహ్రాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఈ దాడులు చేశామని అమెరికా పేర్కొంది. హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల లక్ష్యంగా ఇరాన్ చేస్తోన్న దాడుల సామర్థ్యాన్ని మరింత దెబ్బతీసేందుకు అమెరికా యుద్ధ విమానాలు, డ్రోన్లు, నౌకల నుం చి ఆయుధాలను ప్రయోగించాం. ఏడు గం టల పాటు జరిగిన ఈ దాడుల్లో ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వలు, నౌకా సామర్థ్యాలు తీర ప్రాంత రక్షణ వ్యవస్థలను టార్గెట్ చేశాం' అని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇరాన్ ఓడరేవులకు రాకపోకలు సాగించే నౌకలపై అమెరికా సైన్యం దిగ్బంధనాన్ని పునః ప్రారంభించిన రోజే ఈ దాడులు జరిగాయి. సిస్తాన్, బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని, ట్యాంకులు సాయుధ వాహనాలను నడిపే ఇరాన్ 388వ మెకనైజ్డ్ ఇన్ఫాంట్రీ బ్రిగేడ్‌కు చెందిన బ్యారక్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఒక దాడి జరిగిందని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ తెలిపింది. ఈ దాడిలో అమెరికన్లు కనీసం 13 క్షిపణులను ప్రయోగించారని, మృతులలో ఏడుగురిలో నిర్బంధ సైనికు లు, వృత్తిపరమైన సైనికులు ఉన్నారని, 260 మందికి పైగా గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. బుధవారం తెల్లవా రుజామున బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌పై దాడులు చేశామని ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ పొరుగున ఉన్న గల్ఫ్ అరబ్ దేశాలపై డజన్ల కొద్దీ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని సెంట్రల్ కమాండ్ పేర్కొన్నారు. హర్మోజ్‌గాన్ నగరంలో రేంజర్ పోస్టుపై జరిగిన దాడిలో ముగ్గురు మృతిచెందారని వెల్లడించింది. ఇరాన్ చేపట్టిన దాడిలో తమ నేవీకి చెందిన నలుగురు సిబ్బంది గాయపడ్డారని కువైట్ తెలిపింది.

# అమెజాన్‌తో ఫ్యూచర్

(మొదటి పేజీ తరువాయి)

పెట్టనున్నట్టు అమెజాన్ తెలిపింది. కానీ రాష్ట్ర అవసరాలకు అది సరిపోదు. 2034 నాటికి అమెజాన్ రూ.లక్ష కోట్ల పెట్టుబడి పెట్టాలి. ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తేనే 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్న లక్ష్యాన్ని చేరుకోగలం. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యం. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలపాలన్న వికసిత భారత్--2047 లక్ష్యంలో భాగంగా జాతీయ జీడీపీలో తన వాటాను ప్రస్తుతం ఉన్న 5 నుంచి 10 శాతానికి పెంచుకునేలా తెలంగాణ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన కీలకం. ఇందులో భాగంగా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి, అనుమతులను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది ..'అని సీఎం తెలిపారు.

### అభివృద్ధికి నమూనాగా తెలంగాణ

'ఫ్యూచర్ సిటీని అత్యంత అధునాతన నగరంగా నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి నెలా పరిశ్రమల స్థాపనకు సంబంధించి అన్ని అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నాం. అమెజాన్ పెట్టుబడులకు సంబంధించి కూడా ప్రతి నెలా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం . తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధికి నమూనాగా నిలపాలనే ఆలోచనతో తెలంగాణ రైజింగ్ పాలసీని రూపొందించాం. పరిశ్రమలు, పర్యాటకం, ఇంధనం, ఆరోగ్యం, క్రీడలు వంటి రంగాల్లో నిర్దిష్ట పాలసీలు రూపొందించాం. ఉద్యోగాల కల్పన కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఔటర్ రింగ్ రోడ్డు, ఐటీ, ఫార్మా కంపెనీలు, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుతో హైదరాబాద్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల 1.34 కోట్ల మంది నివసిస్తున్నారు. అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలన్నదే మా ధ్యేయం..'అని రేవంత్ చెప్పారు.

### ఎలక్ట్రిక్ రైడ్ దిశగా..

'మూడు లక్షల ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. నగరంలో డీజిల్ మీద ఆధారపడి నడుస్తున్న 2 లక్షల ఆటోలను రెట్రో ఫిట్టింగ్ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈవీల రిజి?రస్టేషన్‌కు పన్నును పూర్తిగా మినహాయించి హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏడాదికి రూ.1,500 కోట్ల ఆదాయాన్ని కోల్పోయినప్పటికీ ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. దేశంలో ఇతర నగరాల్లో ఉన్న కాలుష్య సంబంధిత సమస్యలు హైదరాబాద్‌లో ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించాం. సమగ్ర ప్రణాళికతో అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల కోసం భూములను త్యాగం చేసిన రైతులను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. భూమి ఇచ్చి అభివృద్ధికి సహకరించిన రైతులను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అధికారులు చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి అవసరమైన నష్ట పరిహారాన్ని అందించాలి. ఆందోళనలు చేపడుతున్న రైతులతో మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కె.లక్ష్మారెడ్డి చర్చించాలి. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలను, మంచి నష్ట పరిహారాన్ని అందించాలి..'అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### నిరంతర విద్యుత్, నీటి సరఫరా: శ్రీధర్‌బాబు

ప్రభుత్వం నియంత్రణ సంస్థ కాదని, పరిశ్రమలకు ఒక సులభతరమైన సదుపాయకర్తగా మాత్రమే పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. డేటా సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఆలూరులో ఒక డేటా సెంటర్ పార్కును ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇక్కడ డేటా సెంటర్లకు అత్యంత కీలకమైన వనరులైన నిరంతర విద్యుత్, నీటి సరఫరాతో సహా సమగ్ర వసతులను కల్పిస్తున్నామని చెప్పారు.

# ఆదిలాబాద్ సీసీఐని తెరవండి

### కేంద్రం సానుకూలం.. రాష్ట్రం ఎందుకు మౌనం?.. 6 వేల కుటుంబాలను రోడ్డున పడేయొద్దు

### సీసీఐని తెరిచేదాకా పోరాటం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 15 : ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్లాంట్‌ను వెంటనే తెరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సీసీఐ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమని స్పష్టం చేశారు. వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పించే సీసీఐ ప్లాంట్‌ను తెరిపించే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. మాజీ మంత్రి జోగురామన్న, రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సీసీఐ సాధన సమితి బృందంతో కలిసి బుధవారం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్లాంట్ పునరుద్ధరణ అవకాశాలు, ఆటంకాలపై కేంద్ర మంత్రికి వివరించారు. ఈ ప్లాంట్ ఒకప్పుడు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆరు వేల మందికి ఉపాధి కల్పించి, వారి కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందని గుర్తు చేశారు. ఇక్కడ రాబోయే వందేళ్లకు సరిపడా సున్నపురాయి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ ప్లాంట్‌ను తిరిగి విజయవంతంగా నడపడానికి అన్ని రకాల అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 2019 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి హన్సరాజ్ గంగారామ్ సీసీఐని తప్పకుండా తెరిపిస్తామని హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ, నేడు ప్లాంట్‌లోని యంత్రాలను తుక్కు కింద మార్చి విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### రూ. 2,000 కోట్ల పెట్టుబడికి ప్రతిపాదన

తమ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని కేటీఆర్ తెలిపారు. అక్కడ 2,300 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, అందులో 770 ఎకరాలు కంపెనీకి చెందిన పట్టా భూమి కాగా, 1,500 పైచిలుకు ఎకరాలు లీజ్ రూపంలో ఉందని మంత్రికి వివరించారు. కాగా రూ. 2,000 కోట్ల పెట్టుబడితో కొత్త పరిశ్రమ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారని కేటీఆర్ వెల్లడించారు. అయితే, ఈ ప్లాంట్ పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన ఆటంకంగా మారిందని ఆరోపించారు. సీసీఐ పునరుద్ధరణకు ఇన్సెంటివ్స్, పవర్ సబ్సిడీ, క్యాపిటల్ సబ్సిడీ, జీఎస్టీ ?ట మినహాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రం ప్రతిపాదనలు కోరుతున్నా స్పందించడం లేదని, మైనింగ్ లీజ్ పొడిగించడానికి ముందుకు రావడం లేదని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. 'బీఆర్ఎస్ హయాంలో సిర్పూర్ పేపర్ మిల్లుకు అన్ని రకాల సబ్సిడీలు ఇచ్చి, వెంటబడి తెరిపించి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం' అని గుర్తు చేశారు. రూ. 2 వేల కోట్ల పెట్టుబడిలో రూ.500 కోట్లు సమకూరిస్తే మిగతాది లోన్ రూపంలో వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. లోన్ నిధులు రూ.500 కోట్లలోనూ రూ.250 కోట్లు రాష్ట్రం, రూ.250 కోట్లు కేంద్రం భరిస్తే ప్లాంట్ తెరుచుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ మూతపడ్డప్పుడు కూడా బీఆర్ఎస్ స్పందించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సీసీఐ పునరుద్ధరణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### బీఆర్ఎస్ పోరాటంతోనే నార్లాపూర్‌లో జల గర్జన

బీఆర్ఎస్ పోరాటాల ఫలితంగానే పాలమూరు–ప్రాజెక్టులో కీలకమైన నార్లాపూర్‌లో ఈ జలగర్జన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇది రైతులతో కలిసి బీఆర్ఎస్ సాధించిన విజయమన్నారు. ఈ మేరకు బుధవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. అన్నదాతల పక్షాన గులాబీ సైనికులు అలుపెరగకుండా అన్నివైపులా ఒత్తిడి పెంచడంతోనే సీఎం రేవంత్ దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దశాబ్దాలపాటు దగాపడ్డ దక్షిణ తెలంగాణను సస్యశ్యామలం చేయాలన్న కేసీఆర్ సమున్నత సంకల్పం నేటికి ఏమాత్రం చెక్కుచెదరలేదని, పాతాళం నుంచి నీటిని ఎత్తిపోస్తున్న ఈ దృశ్యాలే సగర్వంగా చాటి చెబుతున్నాయని స్పష్టం చేశారు. నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి పరవళ్లు తొక్కుతున్న కృష్ణాజలాలు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ దార్శనికతకు నిలువెత్తు నిదర్శనాలన్నారు. రెండున్నరేళ్లుగా కాళేశ్వరంతో పాటు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడావుపెట్టి రైతులకు తీరని అన్యాయం చేసినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రపంచ భాషలు

- విదేశీ విద్యా వ్యవస్థలపై ఉపాధ్యాయులతో అధ్యయనం
- కొత్తకోటలో బాలికల స్కూల్ భవనం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్
- విద్యార్థినులతో సీఎం ముఖాముఖి
- దివిటిపల్లిలో అమరరాజా కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ ప్రారంభం




మహబూబ్‌నగర్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జర్మనీ, జపాన్, ఇతర అభివృద్ధి చెందిన దేశాల భాషలను నేర్పించేలా మార్పులు తీసుకురావాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ తరగతి గదిలోనే ఉంటుందని ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ కోసం ఆధునిక విద్యావ్యవస్థలు కలిగిన దేశాలకు ప్రభుత్వ టీచర్లను పంపించి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంలోగా సర్కారు బడిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ.. విద్యాభ్యాసానికి ఉపయోగపడే 9 రకాల వస్తువులతో ఎడ్యుకేషన్ కిట్‌ను అందజేస్తామని వెల్లడించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలోని అమరరాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (సీక్యూపీ)ను సీఎం ప్రారంభించారు. అనంతరం వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్మించిన బాలికల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు.

### టీచర్లు ప్రశాంతంగా ఉంటేనే సరైన బోధన

'గత పాలకులు పదేళ్లు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే, దేశ భవిష్యత్ నిర్మాణానికి విద్యాశాఖ కీలకమని గుర్తించి ఆ శాఖను నా వద్దే పెట్టుకుని సంస్కరణలకు శ్రీకారం చుట్టా. మొదట ఉపాధ్యాయుల కుటుంబాలను విడగొట్టిన 317 జీఓ వలన కలిగిన నష్టాన్ని పూడ్చేందుకు 35 వేలమంది ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టి ఎక్కడా లోపం లేకుండా పూర్తి చేశాం. టీచర్ల కుటుంబంతో ప్రశాంతం ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన బోధన అందించడం సాధ్యమవుతుందనే ఉద్దేశంతో ఈ దిశగా ముందడుగు వేశాం.

### దేశంలో నంబర్ 1 స్థానానికి కృషి చేయాలి

విద్యార్థుల బలిదానాలతో వచ్చిన తెలంగాణలో విద్య నిర్లక్ష్యానికి గురికావటం శోచనీయం. 2023కు ముందు విద్యలో మన రాష్ట్రం దేశంలో చివరి నుంచి ఒకటి, రెండోస్థానంలో ఉంటే.. ప్రజాప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక 15వ స్థానానికి ఎగబాకింది. ఈ పురోగతి ఉపాధ్యాయులదే. ఇంకొంత కాలం విశ్రాంతికి ఆస్కారం లేకుండా నంబర్ వన్, టు స్థానాలకు వచ్చే వరకు ప్రయత్నించాలి. అందుకు కావాల్సిన అన్ని రకాల ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుంది.

### చదువులో రాణించని విద్యార్థుల కోసం పాలసీ

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యం కాదు. కొంత సమయం తీసుకుని పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. చదువులో రాణించలేకపోయిన విద్యార్థుల కోసం నూతన క్రీడా విధానాన్ని తీసుకువస్తున్నాం. క్రీడల్లో రాణించి దేశానికి పేరు తీసుకువచ్చిన ఎందరో నామమాత్రపు చదువు చదివిన వారిని గ్రూప్--1 అధికారులుగా చేసి సత్కరించాం..'అని సీఎం తెలిపారు.

### వెల్త్ అండ్ ఎంప్లాయిమెంట్ తెలంగాణ

దివిటిపల్లిలో మాట్లాడుతూ.. 'తెలంగాణ జీడీపీని పది శాతానికి చేర్చాలి. వెల్త్ అండ్ ఎంప్లాయిమెంట్ రాష్ట్రంగా చేయాలి. మాకు పాలసీలకు సంబంధించి ఎలాంటి పక్షపాతం లేదు. గత ప్రభుత్వాలు ఎన్నో పాలసీలు చేశాయి. ప్రజాప్రయోజనం చేకూర్చే పరిశ్రమలను ప్రోత్సహించే విధానాలను మేమూ కొనసాగిస్తున్నాం. కొన్నింటిని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. మెడికల్, హెల్త్, టూరిజం, ఇండస్ట్రియల్, స్పోర్ట్స్ పాలసీలు తెచ్చాం. ఈ పాలసీలు తెలంగాణను రైజ్ చేసి, తెలంగాణ రైజింగ్--2047కు నాందిగా నిలువనున్నాయి. జపాన్, చైనా, కొరియా దేశాలతో పోటీ పడాలంటే పరిశ్రమలు పెట్టాలి. వాటిని స్థాపించాలంటే మౌలిక వసతులు కల్పించాలి. అందుకు స్పష్టమైన, పారదర్శకమైన పరిపాలన విధానం ఉండాలి. ప్రభుత్వం ఆ మేరకు విధానం రూపొందించుకుని ముందుకు వెళ్తోంది. అందులో భాగంగానే అమరరాజాను ప్రోత్సహిస్తున్నాం..' అని రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకి టి శ్రీహరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ ఎంపీలు డీకే అరుణ, మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి సంజయ్‌జాజు, సీఎం ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, మేఘారెడ్డి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఈర్లపల్లి శంకర్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఈ రోజు చిరస్మరణీయం

'ఒకప్పుడు చెట్లకింద, ఇరుకైన గదులలో చదువుకునే పరిస్థితి ఉండేది. ఒక్కోగదిలో రెండు క్లాస్‌లు నడిపించేవారు. మా కష్టాలను, ఇబ్బందులను అర్థం చేసుకుని మా భవిష్యత్ కలలను గుర్తించిన మా ఎమ్మెల్యే జీఎంఆర్, సీఎం రేవంత్‌రెడ్డి అన్ని సౌకర్యాలతో మాకు కొత్త స్కూల్ నిర్మించి ఇచ్చారు..'అని కొత్తకోట జెడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇందు చెప్పింది. కొత్తకోట బాలికల ఉన్నత పాఠశాల చరిత్రలో ఈ రోజు చిరస్మరణీమని పేర్కొంది. 'మా విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. మీ మేలు మేము మర్చిపోలేం..'అనడంతో.. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు చిరునవ్వులు చిందిస్తూ చప్పట్లు కొట్టారు.

### మీరే నా స్ఫూర్తి..

'కొండరెడ్డిపల్లి, వనపర్తి ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదువుకుని రాష్ట్రాన్ని పాలించే సీఎం స్థాయికి ఎదిగిన మీరే నా స్ఫూర్తి..'అంటూ కొత్తకోట సాంఘిక సంక్షేమ శాఖ గురుకులంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఏంజెల్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ప్రభుత్వ గురుకులంలో చదువుకునే తాను జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సీఎంను స్ఫూర్తిగా తీసుకుంటున్నట్లు ఏంజెల్ తెలిపింది. గురుకులాల్లో చదువుకునే విద్యార్థినులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచటం తదితరాలతో విద్యార్థులకు ఎంతో మేలు చేశారంటూ ముఖ్యమంత్రిని ప్రశంసించింది.



# మొక్కల పంపిణీకి శ్రీకారం

**వెంకటాపూర్‌లో వనమహోత్సవంలో పాల్గొన్న ఎంపీడీవో వోదెల రామకృష్ణ**

**కోరుట్ల, జూలై 15 (ప్రజాతీర్పు)**

కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ చేపట్టి, ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రామస్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే వనమహోత్సవం అసలు లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్యాగా గంగాధర్, ఉప సర్పంచ్ పిట్టల రాజేశ్వరి, వార్డు సభ్యులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేష్, ఎఫ్ఏ సునీతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోక శ్రీనివాసరావు--సృజన దంపతుల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ

**(జక్కుల పాల్గుణ, ప్రజాతీర్పు, భద్రాద్రి కొత్తగూడెం) జూలై 15**

తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, విద్యానగర్, కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం, కొత్త అంజనాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు కీ.శే. పోక వెంకటేశ్వర్లు, వెంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పోక శ్రీనివాసరావు, కోడలు సృజన (అమెరికా) దంపతుల ఆర్థిక సహకారంతో రూ.20 వేల విలువైన 50 స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్లు, షార్పనర్లు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అలాగే కొత్తగూడెం అమర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ స్పందించి ఒక్కో విద్యార్థికి రెండు పెన్నులు చొప్పున ఉచితంగా అందజేసింది. ఈ సందర్భంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను పాత అంజనాపురం గ్రామంలోనే ప్రాథమిక విద్యను అభ్యసించానని, ఆ గ్రామంపై ఉన్న అభిమానంతో గత ఐదేళ్లుగా ఈ రెండు గ్రామాల్లో దాతల సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్‌తో పాటు అనేక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమ శక్తి మేరకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. అసోసియేషన్ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎంఈఓ ఎల్. లీల మాట్లాడుతూ వయస్సును లెక్కచేయకుండా సీనియర్ సిటిజన్స్ సమాజ సేవలో ముందుండడం అభినందనీయమని కొనియాడారు. కొత్త అంజనాపురం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పాత అంజనాపురం ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మతో పాటు ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్‌లు వజ్జా రామారావు, ఎట్టి నిర్మల, ఉపసర్పంచ్ కొల్లు స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు మైనేని నాగేశ్వరరావు, ధర్మారావు, రాజేంద్ర ప్రసాద్, గురుమూర్తి, ఎనిగళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహలత సంధ్యలత వృద్ధాశ్రమాన్ని సందర్శించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం

**(జక్కుల పాల్గుణ, ప్రజాతీర్పు, భద్రాద్రి కొత్తగూడెం) జూలై 15**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని స్నేహలత సంధ్యలత వృద్ధాశ్రమాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వసతులు, భోజన సదుపాయాలు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులను అందజేసి వారి అవసరాలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డుపాటి దాస్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాల్వ సుధాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోతు రామదాసు నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు సిరివెన్నెల, జిల్లా ఇన్‌చార్జి గడ్డం సామ్యూల్, జిల్లా సలహా కమిటీ అధ్యక్షుడు ఎస్.కే. అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. వారు వృద్ధులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు తెలుసుకుని అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేశారు. దీంతో వృద్ధాశ్రమ నిర్వాహకులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బృందం బూడిదగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించింది. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌ను కలిసి మహిళల లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలులో భాగంగా కమిటీ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసింది.

## దేశవ్యాప్తంగా మరో 9,911 ఎంబీబీఎస్ సీట్లు పెంపు

నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) 2026-27 విద్యా సంవత్సరానికి గాను అదనంగా 9,911 ఎంబీబీఎస్ సీట్లను మంజూరు చేసింది. దీంతో దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 1,36,939కి చేరింది. ఈ సీట్ల పెంపులో భాగంగా మొత్తం 823 వైద్య కళాశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ఏడాది 25 నూతన వైద్య కళాశాలలకు అనుమతులు లభించాయి.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రం తనిఖీ...

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 15.**



జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్జెక్టుల వారీ వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని జ్ఞాన హైస్కూల్లో ఆంగ్లం సబ్జెక్టుకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్, శిక్షణ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ (ఆర్‌పీ) బోధనను తరగతి గదిలో కూర్చొని ప్రత్యక్షంగా వీక్షించి, ముఖ్యంగా లిలికృత్రిమ మేధ ను తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసానికి ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై అందించిన శిక్షణను ఆసక్తిగా పరిశీలించారు. ఆంగ్ల భాష బోధనలో స్పోకెన్ ఇంగ్లీష్, విద్యార్థి-కేంద్రిత బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడంలో ఆధునిక బోధనా విధానాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణా అవకాశాలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు ఆధునిక సమాజానికి మార్గ దర్శకులు కావాలి...

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ...**

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 15.**

ఉపాధ్యాయులు ఇప్పుడు వస్తున్న నూతన పోకడలను అందిపుచ్చుకొని ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవికరించుకోని మార్గదర్శకులై ముందుకు సాగాలని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్లో గత మూడు రోజులుగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కృత్రిమ మేధను ఉపయోగించేలా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రతి వారు వారి వృత్తిలో వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని, ఉపాధ్యాయులు కూడా మెరుగుపరుచుకుంటేనే బోధన సులువుతుందని వారన్నారు, దానికి వారి వైద్య వృత్తిని ఉదాహరణగా చెప్పారు తమను తాము నిరంతరం నైపుణ్యాలను పెంచుకుంటేనే వైద్య రంగంలో రానిస్తామని అలాగే ఉపాధ్యాయులు కూడా నిరంతరం ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా బోధన మెలకువలను మెరుపరచుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి విద్యను అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఓటమికి నిరాశపడకుండా ఉండేలా విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యాన్ని నింపాలని ,తాను పదవ తరగతిలో ఫెయిల్ అయినా కూడా తర్వాత పెద్ద డాక్టర్ ను కాగలిగానని తెలిపారు గత ఎస్ఎస్సి ఫలితాలు జిల్లా నాలుగవ స్థానం రావడం మరియు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు పాఠశాలలోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మండల విద్యాధికారి చంద్రకళ అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు రిసోర్సెస్ పర్సన్స్ పరమేశ్వర్ జగదీశ్వర్ రాజకుమార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 15**



మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం లోని నీలాయపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఎడ్ల గోపాల్ వారి కోడలు ఎడ్ల దేవి అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ అకాల మరణం చెందారు. మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. వారి సొంత గ్రామమైన నీలాయపల్లి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని. పార్టీ తరపున అన్ని విధాలుగా అవసరమైన సహకారాలు అందిస్తామని భరోసా కల్పించి ఎడ్ల దేవి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. 3. వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కొండు బానే ష్. సిపిఐ తాండూర్. మండల కార్యదర్శి. కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించారు.



## వివాహాన్ని గుర్తుంచుకుని నూతన వధూవరులను ఆశీర్వదించిన వనమా రాఘవేంద్ర

**(జక్కుల పాల్గుణ, ప్రజాతీర్పు, భద్రాద్రి కొత్తగూడెం) జూలై 15**

సుజాతనగర్ కార్పొరేషన్ 23వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బాలాజీ వివాహ కార్యక్రమానికి ఇటీవల కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన వనమా రాఘవేంద్ర, అనంతరం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించి బాలాజీ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా బాలాజీ--నిఖిత దంపతులకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. తమ వివాహాన్ని గుర్తుంచుకుని ప్రత్యేకంగా స్వగృహానికి విచ్చేసిన వనమా రాఘవేంద్రకు బాలాజీ దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్, చింతలపూడి జగన్, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, చెల్లి రవి, మాజీ సర్పంచ్ హాతిరాం రాజు, గరికి వెంకట్ నారాయణ, నున్న వెంకన్న, కసనబోయిన నరసింహారావు, కత్తి కృష్ణ, గురువారెడ్డి, మాసిన శ్రీకాంత్, మొహమ్మద్ ఇర్ఫాన్, వెంకటేష్, కుమార్ నరేష్, వీరు, సాయికిరణ్, అథిరం, కిరణ్, దూప్ సింగ్, చందర్, పవన్, సురేష్, దిలీప్ కుమార్, లకపతి, సీతారామరాజు, రాహుల్ కిషన్, బాలకృష్ణ, అభి, మోహన్, శంకర్, రామారావు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## శాలువాతో జువ్వాడి నర్సింగ్ రావుకు ఘన సన్మానం..

**కోరుట్ల జూలై 15 (ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావును తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, డా. పేట భాస్కర్ ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరంపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడ్పుల గంగారాం పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 15**



వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల విలువలు, రిజిస్టర్లు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణుల వివరాలు పరిశీలించి గర్భిణులు తప్పనిసరిగా ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ల్యాబ్ ను సందర్శించి ప్రతిరోజు ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ కృష్ణ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో సరిచూసి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార పురోగతిని సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం తయారీకి వినియోగించే నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కరువు భత్యం తో కూడిన 50 % కోల్ మైన్స్ పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలి

- మంత్రి కిషన్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూలై15**



సింగరేణి పర్యటనలో భాగంగా నిన్న సాయంత్రం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని (ఎమ్.ఎన్.ఆర్) గార్డెన్ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు , తెలంగాణ ముద్దు బిడ్డ , సికింద్రాబాద్ ఎంపీ జి కిషన్ రెడ్డి గారికి సింగరేణి లో మృతు గృహాలాంటి బొగ్గు గనుల్లో ప్రాణాలను సైతం పనంగా పెట్టి ఈనాడు సింగరేణి వేల కోట్ల లాభాల బాట లో పయనింప చేయడానికి పాటు పడిన 80 వేల పై చిలుకు సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అదే విధంగా కోల్ ఇండియా వ్యాప్తంగా పదవి విరమణ చేసిన బొగ్గు పెన్షన్ దారులకు గత 25 సంవత్సరాల కాలం నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ను కరువు భత్యం తో కూడిన 50 శాతం వరకు బొగ్గు పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గౌరవ కిషన్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అదే విధంగా అతి తక్కువ పెన్షన్ 300 నుండి 1000 లోపల బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ నెలకు 15 వేలుగా నిర్ణయించాలని , (సిపిఆర్ఎమ్ఎస్) మెడికల్ కార్డు ద్వారా 8 లక్షలకు బదులు 25 లక్షల వరకు పెంచాలని 2016 నుండే పెరిగిన 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించే విధంగా కృషి చేయాలని, సింగరేణి లో మారు పేర్లను సరి చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలని, సింగరేణి స్థలాలలో నిర్మించుకున్న ఇళ్ల పట్టాలు ఇవ్వాలని , 12 వ వేతన ఒప్పంద కమిటీ ని ఏర్పాటు చేయాలని తడిచెర్ల 2 బొగ్గు బ్లాక్ ను కేటాయించిన మాదిరిగానే సింగరేణి పరిధిలో సర్వే పూర్తి అయిన శ్రావణ్ పల్లి, (ఆర్.కే 6) బొగ్గు బ్లాక్ లను కూడా సింగరేణి కే కేటాయించాలని తదితర డిమాండ్ లను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కిషన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసారు. వినతి పత్రాన్ని స్వీకరించిన జి కిషన్ రెడ్డి గారు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విని మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, నాయకులు ఎం అంజయ్య , పోతురాజుల చంద్రయ్య , ఎన్నం శంకర్ , ఇరుకుల్లా జనార్దన్ , డి పోచయ్య , ఎల్ లక్ష్మయ్య , టి జనార్దన్ స్వామి , చుంచు గురువయ్య, బొడ్డు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత చేప పిల్లల పథకాన్ని పునరుద్ధరించాలి

- జూలై 20న జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు
- మత్స్యకారులకు రూ.20 లక్షల జీవిత బీమా అమలు చేయాలి : లెల్లెల బాలకృష్ణ

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 15:**

రాష్ట్ర ప్రభుత్వం 2026--27 బడ్జెట్లో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ విమర్శించారు. పెద్దపల్లిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా అమలులో ఉన్న ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వల్ల వేలాది మంది మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, లేదంటే చేప పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను నేరుగా మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ విధానం ద్వారా పారదర్శకత పెరిగి అవినీతికి అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మత్స్యకారులు, సహకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మత్స్య వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి నెల ప్రమాదాల్లో పలువురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల కుటుంబాలకు రూ.20 లక్షల జీవిత బీమా, ఎక్స్‌గ్రేషియా అమలు చేయడంతో పాటు గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 986 కుటుంబాలకు బీమా, ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని సుమారు 10 లక్షల మంది మత్స్యకారుల సంక్షేమం కోసం కనీసం రూ.3,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఆధునిక చేపల హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థను అరికట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్, టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరి శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో అమలైన ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ పథకాన్ని నిలిపివేయడం మత్స్యకారులకు తీవ్ర నష్టమని అన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘానికి చేప పిల్లల కొనుగోలుకు నేరుగా నగదు బదిలీ చేయాలని, కేరళ తరహాలో తెలంగాణలో కూడా మత్స్యకారులకు రూ.20 లక్షల జీవిత బీమా అమలు చేయాలని కోరారు. మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీపై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు అందించడంతో పాటు మహిళా మత్స్య సహకార సంఘాలకు ప్రస్తుతం ఉన్న రూ.3 లక్షల రివాల్వింగ్ ఫండ్‌ను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు బోయిరి భాస్కర్, సేలూరి మదనయ్య, బోయిరి సారయ్య, కారి రాములు, బోయిరి రాజనర్సులు, బోయిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ‘పాంచజన్యం’తో పేదల సంక్షేమమే లక్ష్యం: కల్వకుంట్ల కవిత

- విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం
- టీఆర్ఎస్ పార్టీలో పలువురు నాయకుల చేరిక

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) జూలై 15 :**

పేదల రక్షణ, ఆడబిడ్డల సంక్షేమం, సమగ్ర సామాజిక అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ‘పాంచజన్యం’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శ్రీకృష్ణుడి శంఖం ‘పాంచజన్యం’ పేరుతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ఎంతవరకు చదివినా వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా విద్యా బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపారు. అలాగే, ఏ వ్యాధి వచ్చినా రాష్ట్రంలోని అవసరమైన ఆస్పత్రుల్లో ప్రజలకు ఉచిత వైద్యం అందించే విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, రైతు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే ప్రత్యేక కౌంటర్, గౌరవప్రదమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను ఒకే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని వెల్లడించారు. సామాజిక న్యాయమే పార్టీ ప్రధాన సిద్ధాంతమని పేర్కొన్న కవిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలు, మైనార్టీలు సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సంక్షేమం కల్పించే దిశగా టీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కల్వకుంట్ల కవిత పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిలుక ఆనంద్, సెగర్ల రమేష్ ముదిరాజ్, వెంచర్ల స్వామి, గడ్డం వెంకటేష్, బడే రాజేష్, ఉసఘట్టీస్ పటేల్, సింగర్ల రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బొంగోని శంకరయ్య గౌడ్, ఉస్థం శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల ఫోరం జగిత్యాల జిల్లా ఇంచార్జిగా షేక్ హైదర్ నియామకం

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 15**



వార్డు సభ్యుల ఫోరం జగిత్యాల జిల్లా ఇంచార్జిగా పెగడపల్లి మండలం బతికేపెల్లి గ్రామానికి చెందిన షేక్ హైదర్ (షకీల్) ను నియమించారు. ఈ మేరకు వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి బుధవారం హన్మకొండ లో ఆయనకు నియామక ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ హైదర్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతికి, ఫోరం రాష్ట్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని వార్డు సభ్యులందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

- పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సన్మానం
- వ్యాన్ అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటా: గోపగాని సారయ్య గౌడ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 15 :**



మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బుత్కూరి తిరుపతి, మాజీ కార్యదర్శి ఎండి జహీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సారయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని వ్యాన్ అసోసియేషన్ సభ్యులు ప్రేమాభిమానాలతో వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు నాయకత్వంలో వ్యాన్ అసోసియేషన్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సంఘం సంక్షేమం, అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, సారయ్య గౌడ్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సురేష్, లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పూదరి శ్రీనివాస్, రాజబాబు, స్వామి, రమేష్, ఇర్ఫాన్, బండి రఘు, సిరాజ్, అరుణ్, ప్రభాకర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.




# నెన్నెల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 15**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న నెన్నెల పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, రిసెప్షన్ సెంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఆదేశించారు. దర్యాప్తులో భాగంగా ప్రతి నేరస్థలాన్ని తప్పనిసరిగా సందర్శించాలని, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ నిర్వహించి ఆధారాలను నమోదు చేయాలని,ఈ-సాక్ష్య అప్లికేషన్‌లో సంబంధిత సమాచారాన్ని వెంటనే అప్‌డేట్ చేయాలని దర్యాప్తు అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల ఫైళ్లు,నేరాల రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ వ్యవహారాలపై సీఐ హనోక్,ఎస్ఐ రామకృష్ణారావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,సీసీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పోలీసు కానిస్టేబుల్ గ్రామ పోలీసు అధికారిగా గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యత,సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. అలాగే రహదారి భద్రత,ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్,సీటు బెల్టు ధరించడం యొక్క ఆవశ్యకతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,వాటి ఉపయోగంపై ప్రజలు, వ్యాపారుల్లో మరింత అవగాహన పెంపొందించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.




# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**వ్యవసాయ అధికారి కావటి రామారావు**

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)జులై 15**

గార్ల స్థానిక మండల పరిధి రాంపురం ,మద్దివంచ గ్రామాలలో బుధవారం ఎల్నినో ప్రభావం వలన రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు బాధవత్ సరోజ.. మద్దివంచ సర్పంచ్ గుగులోత్ ప్రమీల అధ్యక్షత వహించినారు... ప్రస్తుత వాతావరణ పరిస్థితి లో రైతులు చిరు దాన్యాలు కూరగాయలు.. పప్పు దినుసుల సాగు శ్రేయస్కరమని.. తద్వారా తక్కువ నీటి వినియోగం తో త్వరగా పంట చేతికి వస్తుందని రైతుకు లాభసాటి గా ఉంటుందని కూరగాయల సాగు మరియు ఆయిల్ పామ్ సాగుకు ఉద్యాన వన శాఖ ద్వారా రాయితీ లభిస్తుందని వ్యవసాయ శాఖ ద్వారా మినుములు పెసలు కందులు విత్తనాలు సబ్సిడీ పై రైతు వేదికలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు కోరారు... రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టడం ద్వారా లాభసాటి గా ఉంటుందని తీవ్రమైన వర్షబావ పరిస్థితుల వలన దీర్ఘకాలశీ గా నీటి వినియోగం ఎక్కువ గా వున్న పంటలకు బదులుగా చిరు ధాన్యలైన రాగులు సజ్జలు జొన్న ల సాగు శ్రేయస్కరం అని ఈ పంటలకు పెద్దగా నీటి తడుల అవసరం ఉండధని మరియు కూరగాయల సాగు వలన రైతుకు నిరంతర ఆదాయం లభిస్తుందని తెలియ పరచడం జరిగింది.. ఈ అవగాహన కార్యక్రమం లో ఇరిగేషన్ ఏయ్ఈరత్ ఏఈఓ లు రాజ్యలక్ష్మి మేఘన తదితరులుపాల్గొన్నారు.



# లైసెన్సు ఉన్న తాటి చెట్లు నరికివేత...

- అంగబలం అర్థబలం ఉన్నదని తన ఇష్టం వచ్చిన రీతిలో తాటి చెట్లను నరికి వేసిన వైనం...
- ఎవరిని లేక్కచేయని భూమి యజమానురాలు కొండపల్లి శ్రీదేవి

**కురవి జులై 15 (ప్రజా తీర్పు విలేఖరి)**

ఉమ్మడి కురవి మండలం లోని మోదుగుల గూడెం గ్రామ శివారులో ఉన్న తాళ్ళసంకీస రెవెన్యూ పరిధిలో ఉన్న కల్లు గీత కార్మికులు వారికి ఇదే జీవనోపాధి పొందుతున్న లైసెన్స్ పొందిన తాటి చెట్లను రాత్రి సమయంలో సుమారు గా పదిహేను తాటి చెట్లను రాత్రి కి రాత్రే కోయడం జరిగింది. మాకు జీవనాధారమైన తాటి చెట్లని నమ్ముకొని మా కుటుంబాన్ని పోషించుకుని తాటి చెట్లలో నుంచి వచ్చిన సూరాపానకంతో ఆధారపడి ఉన్నాం .ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సంఘటన జరిగిన వెంటనే కల్లుగీత కార్మికులు కలిసి ఎక్సైజ్ ఆ ప్రోహిబిషన్ శాఖ ఆఫీసులో ఎఫ్ఐఆర్ చేయడం జరిగింది. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఎస్సై తాటిచెట్ల ను పరిశీలించి వాటి కారణమైన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ శాఖ వారు తెలిపారు. అదేవిధంగా దీనికి సంబంధించిన పూర్తి పూర్వపరాలు తెలియాల్సి ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి

## వెల్గటూర్ సర్పంచ్ బండమీది కవిత- గోపి

**ఎండపల్లి, జూలై 15 ( ప్రజా తీర్పు )**

యువత ఉద్యోగాల కోసమే వేచి ఉండకుండా స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించాలని వెల్గటూర్ సర్పంచ్ బండమీది కవిత- గోపి పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్థానిక నాయకులతో కలిసి వెల్గటూర్ మండల కేంద్రంలోని జగిత్యాల రోడ్డులో ఏర్పాటు చేసిన ఎస్.ఎస్. కిరాణా దుకాణాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా స్వయం ఉపాధి వైపు యువత అడుగులు వేయాలని సూచించారు. స్వయం ఉపాధి రంగంలో యువతను ప్రోత్సహించడానికి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బండమీది ముత్తయ్య, మాల సంఘం గౌరవ అధ్యక్షుడు మూగల శ్రీనివాస్, అధ్యక్షుడు మూగల సతీష్, ఉపాధ్యక్షుడు పొనగంటి రాజేందర్, ప్రచార కార్యదర్శి మంత్రి దేవేందర్, వార్డు సభ్యులు గుమ్ముల లక్ష్మీ--చందు, ఎనగందుల నరేష్, బాల గణేష్ యూత్ అధ్యక్షుడు అజిత్, మాల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాసాయిపేట్ మండల కేంద్రంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏ ఈ నీ సన్మానించిన పాలకవర్గం, సర్పంచ్ కృష్ణారెడ్డి

- సమస్య వివరించిన 24 గంటల లోపే పరిష్కారం.

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జులై 15**

మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో తాగునీటి కోసం కరెంటు సమస్య ఉండడంతో సర్పంచ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి మేరకు చెప్పిన 24 గంటల్లోపే పరిష్కరించి ఐదు ట్రాన్స్ఫార్మర్లు నిరంతరాయం కరెంటు ఇబ్బంది లేకుండా సాంక్షన్ చేపించి బిగించారు ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాసాయిపేట్ మండల కేంద్రంలో తాగునీటిగ్గాని గృహ అవసరాల కోసం కరెంటు ఇబ్బంది లేకుండా సమస్య వివరించిన వెంటనే స్పందించిన ఏఈ మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపీ అలాగే వ్యవసాయ పొలాల దగ్గర మరియు గ్రామంలో అక్కడక్కడ నూతన లైన్స్ వేయవలసి ఉందని వాటిని కూడా తొందరగా పరిష్కరించాలని గుర్తు చేశారు. మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేశారు మరియు లైన్మెన్ వెంకట్ కూడా శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, సెక్రటరీ రాణి, వార్డ్ మెంబర్స్ పెరుమండ్ల రమేష్, వేషం శ్రీకాంత్, చిన్నరాం భాను, గుర్రాల నాగరాజ్ పాల్గొన్నారు.

# బోయిన్‌పేట్‌కు రెండు సీసీ రోడ్లు మంజూరు

- ప్రజల్లో హర్షం.. ఇండిపెండెంట్ 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత

**మంథని, జూలై-15 (ప్రజాతీర్పు)**



మంథని పట్టణంలోని బోయిన్‌పేట్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా గుంతలతో నిండిన ప్రధాన రహదారి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో బోయిన్‌పేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై 18 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డును మంజూరు చేశారు. అంతేకాకుండా నాగులమ్మ గుడి నుంచి లక్ష్మీదేవర గుడి టర్నింగ్ వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో కూడిన 15 అడుగుల వెడల్పు సీసీ రోడ్డును కూడా మంజూరు చేశారు. ఈ అభివృద్ధి పనుల మంజూరులో సహకరించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏఈ మౌనికలకు బోయిన్‌పేట్ ప్రజల తరఫున ఇండిపెండెంట్ బోయిన్‌పేట్ 6వ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారుల నిర్మాణంతో బోయిన్‌పేట్ ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆమె పేర్కొన్నారు.

# ప్రజలపై రాంకీ జీ.ఎం.శ్రీనివాస్ బెదిరింపులు మానుకోవాలి

- జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి

**(వినోద్, ప్రజా తీర్పు, జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా) జులై 15**



కీసర సర్కిల్, జవహర్ నగర్, కీసర జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డు బాదిత ప్రాంతాల ప్రజలపై జరుపుతున్న అన్నిరకాల బెదిరింపులు వెంటనే మానుకోవాలని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి సూచించారు. 2026, జూలై-14, మంగళవారం రోజు సాయంత్రం ఆర్.డి.ఓ., ఎమ్మార్వో, ఆర్.ఐ. సమక్షంలోనే రాంకీ డంపింగ్ యార్డు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కార్మిక నగర్ ప్రజలను బెదిరింపులకు గురిచేయడాన్ని ఖండిస్తుందని ప్రకటించారు. బుదవారం రోజు, 26 వ తేదీన డంపింగ్ యార్డు సమస్యపై తలపెట్టిన సదస్సు విజయవంతం కోసం సన్నాహక సమావేశం కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు, కో కన్వీనర్, టియుసిఐ వి.ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. డంపింగ్ యార్డును ఆనుకోని ఉన్న కార్మిక నగర్ లోని సామాన్య పేద ప్రజల నీవాస స్థలాల నుండి బలవంతంగా వెళ్ళగొట్టేందుకు జరుగుతున్న కుట్రలో బాగంగా దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడడమే గాకుండా, అర్ధరాత్రి దుర్గందం వదజల్లే చెత్త మురుగు నీరు తొలగించే పైపును పగులగొట్టి, కక్ష పూరితంగా కార్మికనగర్ వాసుల ఇళ్ళలోకి, ప్రధాన రహదారిపై పారేటట్లు చేసిన శ్రీనివాస్ చర్యలు మానవత్వానికే మాయని మచ్చ అని అన్నారు. గాడనిద్రలో ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలను భయపెట్టడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిచాలని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న డంపింగ్ యార్డును శాశ్వతంగా ఎత్తివేయాలని ప్రజారాశులు ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్న క్రమంలో, అధికారుల ప్రోద్భలంతో ప్రజలపై ఎలాంటి అనైతిక చర్యలకు, పాల్పడిన సహించలేదని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రత, జీవించే మనుగడలో బాగంగా జరుగుతున్న నష్టాన్ని ఎత్తిచూపి, డంపిగ్ యార్డును తొలగించాలనే డిమాండ్ తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్దతిలో, శాంతియుతంగా ఉద్యమిస్తున్న సమయంలో రెచ్చగొట్టే, విద్వేష పూరితమైన చర్యలకు పాల్పడితే రాంకీ యాజమాన్యంపై ప్రజా ఆగ్రహం పెల్లుబుకుతే, దానికి నైతిక భాధ్యత జీ.ఎం.శ్రీనివాసే వహించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తమ చర్యలతో ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్న సంభందిత అధికారులతో పాటు రాంకీ జీ.ఎం.శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మ గౌడ్, కో కన్వీనర్స్ మహిళా కాంగ్రెస్ అనంత లక్ష్మీ, టిఆర్ఎస్(జాగృతి) మేక లలిత యాదవ్, టిజేఎస్ బద్రగామి అంజినేయులు, సిపిఐ టి.శంకర్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, టియుజేఏసి చర్చల చంద్రన్న ప్రసాద్, సిఎంఎస్ జయ, పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహ్మద్ మహాషామియా, ఆమ్ అద్మీ పార్టీ మోఇన్, కమిటీసభ్యులు పిఓడబ్ల్యూ డి.స్వరూప, లక్ష్మిబాయి, పిఓడబ్ల్యూ జయసుధ, బహుజన రక్షణసమితి ఎండి జావేద్, అహ్మద్ గూడ విజయ్, అల్లూరి సావిత్రి, జర్నలిస్ట్ కొన్నెవేణు మరియు తదితర కార్మికనగర్ కు చెందిన పెద్దమనుషులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.




# డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుపై కాంగ్రెస్ కీలక సమావేశం

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) జూలై 15**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుకు సంబంధించి బుధవారం కీలక సమావేశం నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని కిష్టాపూర్ డివిజన్ పరిధి అత్వెల్లిలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల ప్రతినిధులు, వివిధ పదవులను ఆశిస్తున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకులకు చైర్మన్లు, డైరెక్టర్లను నామినేటెడ్ విధానంలో నియమిస్తూ పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటు ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పాలక మండళ్లలో చైర్మన్, డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు, పేర్లను స్వీకరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలు, అనుభవం, ప్రజలతో ఉన్న సంబంధాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అర్హులకు అవకాశాలు కల్పించాలనే అంశంపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ చింతకుంట్ల విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైనదని, రైతులు, సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, వివిధ వర్గాలకు సహకార బ్యాంకులు ఆర్థికంగా అండగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. పాలక మండళ్లలో బాధ్యతలు చేపట్టే వారు సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేలా పనిచేయాలని సూచించారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకుల్లో చైర్మన్, డైరెక్టర్ పదవులు ఆశిస్తున్న పలువురు నాయకులు సమావేశంలో తమ దరఖాస్తులను సమర్పించారు. వారి రాజకీయ, సామాజిక సేవా నేపథ్యం, పార్టీకి అందించిన సేవలు, సహకార రంగంపై అవగాహన తదితర అంశాలపై నాయకులు అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ, వ్యక్తిగత పదవుల కంటే పార్టీ ప్రయోజనాలు, ప్రజాసేవకు ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో నాయకులు సూచించారు. పార్టీ శ్రేణుల మధ్య ఐక్యతను కొనసాగిస్తూ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ చైర్మన్ రవి ముదిరాజ్, ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష రెడ్డి, బాలు రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాపరాజు, గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విఘ్నేశ్వర్ రెడ్డితో పాటు మేడ్చల్ నియోజకవర్గంలోని డివిజన్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల ప్రతినిధులు, పదవులు ఆశిస్తున్న అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కురవిలో ఎస్ఐఆర్ సవరణ డిజిటలైజేషన్‌ను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

**కురవి జులై 15 (ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండల కేంద్రంలో ఎన్యుమరేషన్ ఫార్మ్స్ పంపిణీ చేయడం పూర్తి అయ్యిందని,డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగుతుందని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి బూతు లెవల్ అధికారులు వెళ్లి 2002 ఓటరు జాబితా ప్రకారం వివరాలను సేకరించాలని,అందుబాటులో లేని వివరాలను గుర్తించాలని,వేగంగా ఈ ప్రక్రియ మొత్తం కొనసాగాలని ఆదేశించారు.ఇప్పటికే జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగడంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కురవి తహాసీల్దార్ విజయ,స్థానిక ఎంపీడీవో కె.వీరబాబు, సంబంధిత అధికారులు,మండల జి పి ఓ లు, మరియు బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పదవ తరగతి మిత్రబృందం

**ఎండపల్లి,జులై 15( ప్రజా తీర్పు )**



తమతో కలిసి విద్యనభ్యసించిన మిత్రుడు కోమటిపల్లి అశోక్ కుటుంబానికి పదవ తరగతి (1995-96) విద్యా సం. మిత్రబృందం అండగా నిలిచింది. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన కోమటిపల్లి అశోక్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన అశోక్ పదవ తరగతి మిత్ర బృందం అశోక్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మిత్రబృందం తరఫున అశోక్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ.63,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. బ్రహ్మానందం, బి. రవీందర్, ఎస్. సంతోష్ కుమార్, టీ. రాజేశం, ఎండి. రఫీక్, కే. గంగాధర్, ఏం. కౌశిక్ కుమార్, సీహెచ్. రాజమౌళి, పి. రవీందర్, జి. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్‌ను లైట్ తీసుకుంటే ఓటు గల్లంతే

- హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది
- హిందువులంతా జాగృతమై సర్ ప్రక్రియలో పాల్గొనాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 15**

రాష్ట్ర ప్రజలంతా తప్పనిసరిగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(సర్) ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. "సర్ ను లైట్ తీసుకుంటే మీ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉంది"అని హెచ్చరించారు. సర్ ప్రక్రియను ఎవరూ లైట్ తీసుకోవద్దని కోరారు. 'మీ ఓటును కాపాడుకోండి, మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి" అని పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ "సర్" ఫాంను నింపి చైతన్యపురిలోని సాధన స్కూల్ లో ఉన్న బీఎల్ వో అధికారుల వద్దకు వెళ్లి సమర్పించారు. అక్కడే ఆన్ లైన్లోనూ ఆ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ ఎలా కొనుసాగుతోంది? ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరికీ పంపిణీ చేశారా? ఎంత మంది ఎన్యుమరేషన్ దరఖాస్తులను నింపి అందజేశారు? ఈ విషయంలో ఓటర్లు పడుతున్న ఇబ్బందులేమిటి? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24లోపు ఎన్యుమరేషన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మంది ఓటర్లు మాత్రమే ఎన్యుమరేషన్ ఫాంలను అందజేశారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజలంతా సర్ ప్రక్రియలో పాల్గొనాలి. ఈనెల 24 వరకు సమయం ఉందని నిర్లక్ష్యం చేయకండి! చివరి రోజు కోసం ఎదురుచూడకండి. ఈ రోజే ఎన్యుమరేషన్ ఫారమ్ నింపండి. మీ ఓటును కాపాడుకోండి. అట్లాగాకుండా 'నా దగ్గర ఓటర్ ఐడీ ఉంది నాకు ఏమవుతుందిలే" అని ఇంట్లో కూర్చుంటే రేపు ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌కు వెళ్లిన తర్వాత "లిస్టులో మీ పేరు గల్లంతవుతుంది. అందుకే చేతిలో ఓటర్ ఐడీ ఉంటే సరిపోదు. ఓటరు జాబితాలో పేరు ఉండాలి. అందులో భాగంగా బీఎల్ఓ మీ ఇంటికి వస్తే సహకరించండి. సర్ ఫారమ్ తీసుకోండి. వివరాలు సరిచూసుకోండి.



ఫారమ్ నింపి గడువులోగా అందించండి. ముఖ్యంగా తెలంగాణ యువతను కోరుతున్నా, మీ ఫోన్‌లో గంటల తరబడి సోషల్ మీడియా చూస్తారు. రాజకీయాలపై పోస్టులు పెడతారు. ప్రభుత్వాలను తిడతారు. నాయకులను ప్రశ్నిస్తారు. కానీ మీ ఓటు లిస్టులో ఉందో లేదో ఒక్కసారైనా చూసుకున్నారా? ఓటే లేకపోతే మీ ప్రశ్నకు ప్రజాస్వామ్య బలం ఎక్కడిది? మీ ఇంట్లో అమ్మ ఓటు చూడండి. నాన్న ఓటు చూడండి. కుటుంబ సభ్యుల ఓట్లు ఉన్నాయో లేదో చూడండి. ఎందుకంటే ఓటు అంటే కాగితం ముక్క కాదు. ఓటు అంటే ప్రజల చేతిలో ఉన్న అధికారం. ఓటు అంటే ప్రశ్నించే హక్కుకు బలం. ఐదేళ్లు నాయకులు ప్రజల దగ్గరకు రాకపోయినా, ఎన్నికల రోజు మాత్రం ప్రజల దగ్గరకు రావాల్సిందే. ఎందుకు? మీ చేతిలో ఓటు ఉంది కాబట్టి. అలాంటి ఓటును నిర్లక్ష్యంతో పోగొట్టుకుంటారా? ఆలోచించాలని కోరుతున్నా. ఎవరో చూస్తారులే బిఎల్ఓ చూసుకుంటారులే... పార్టీ వాళ్లు చూసుకుంటారులే... అని వదిలేయొద్దు! మీ ఓటు బాధ్యత మీదే! ముఖ్యంగా ప్రతి యువకుడు "నా కుటుంబంలో ఒక్క ఓటు కూడా పోనివ్వను" అని సంకల్పంతో చేయాలి! సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు... ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమం. ఈ రోజు సర్ ఫారమ్‌ను నిర్లక్ష్యం చేస్తే రేపు పోలింగ్ బూత్ దగ్గర పశ్చాత్తాపపడే పరిస్థితి రావచ్చు! మీ ఓటును కాపాడుకోండి... ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి. ముఖ్యంగా కొన్ని చోట్ల సర్ పేరుతో హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది. మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ హిందువుల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోంది. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదముంది. తెలంగాణలోని హిందువులంతా జాగ్రుతం కావాలని, లేనిపక్షంలో తెలంగాణలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదం ఉంది. ఈ రోజు ఎన్యుమరేషన్ ఫారమ్ నింపడానికి పది నిమిషాలు కేటాయించకపోతే రేపు ఎన్నికల రోజు "నా ఓటు ఎక్కడ?" అని బాధపడాల్సి వస్తుంది. అప్పుడు అధికారులను నిందించినా, వ్యవస్థను ప్రశ్నించినా కాలం వెనక్కి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఓటు పోతే మీ గొంతు బలహీనపడుతుంది. మీ ఓటు ఉంటే మీ ప్రశ్నకు బలం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నాయకుడి కంటే గొప్పవాడు ఓటర్. ప్రభుత్వాల భవిష్యత్తును నిర్ణయించేది ఓటర్. రాష్ట్ర, దేశ భవిష్యత్తును నిర్మించేది ఓటర్. అలాంటి అమూల్యమైన ఓటు హక్కును నిర్లక్ష్యంతో కోల్పోవద్దు.

# డంప్ యార్డ్ తొలగించే వరకు ఆగేది లేదు..

## ఉద్యమానికి నేనే నాయకత్వం వహిస్తా: ఈటల రాజేందర్

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) జూలై 15**

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమానికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని, అవసరమైతే ప్రజల్లో ఒకడిగా ఉద్యమానికి నాయకత్వం వహిస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. డంప్ యార్డ్‌ను అక్కడి నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదని, ఈ సమస్యను పార్లమెంట్‌లోనూ లేవనెత్తుతానని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ నివాసంలో జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న అఖిలపక్ష నాయకులు, జేఏసీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. రెండు దశాబ్దాలుగా డంప్ యార్డ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈటల రాజేందర్ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని కోరారు.

### 20 ఏళ్లుగా చెత్తలో బతుకుతున్నాం. ప్రజల ఆవేదన

ఈ సందర్భంగా అఖిలపక్ష, జేఏసీ నాయకులు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా జవహర్‌నగర్ డంప్ యార్డ్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు చెత్త, దుర్వాసన, కాలుష్యం మధ్య జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆరోపించారు. తమ పోరాటం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగానో, వ్యతిరేకంగానో కాదని, ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడుకునేందుకేనని స్పష్టం చేశారు. అందుకే పార్టీల జెండాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉద్యమిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమైన సమయంలో అఖిలపక్ష, జేఏసీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఆ సమయంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమకు సంఘీభావం తెలిపినందుకు ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మమ్మల్ని, మా కుటుంబాలను, మా భవిష్యత్తును కాపాడాల్సింది మీరే. పార్టీలకు అతీతంగా మీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాం అని నాయకులు, స్థానిక ప్రజలు ఈటలను కోరారు.

### రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారు.. ఇప్పుడు పరిష్కారం చేయాలి

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో జవహర్‌నగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని పలువురు నాయకులు గుర్తుచేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా నిర్ణయం తీసుకునే స్థానంలో ఉన్నందున ఇక ఆలస్యం చేయకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "పార్టీల జెండాలను పక్కనపెట్టి మీరంతా ప్రజా సమస్య కోసం ముందుకు వచ్చారు. మీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. మీలో ఒకడిగా ఈ ఉద్యమానికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నాను" అని ప్రకటించారు.

### డంప్ యార్డ్ చుట్టూ విషవలయం.. మూసీ కంటే అధ్వాన్నం

జవహర్‌నగర్ డంప్ యార్డ్ చుట్టుపక్కల నివసిస్తున్న వారిలో అత్యధికులు నిరుపేద, సామాన్య



కుటుంబాలకు చెందినవారని ఈటల పేర్కొన్నారు. తెలంగాణలోని వివిధ పల్లెల నుంచి జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడిన కుటుంబాలు కూడా ఉన్నాయని చెప్పారు. డంప్ యార్డ్ నిర్వహణకు సంబంధించి గతంలో కుదుర్చుకున్న ఒప్పందంలోని నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. గత వారం మున్సిపల్ కమిషనర్‌తో కూడా ఈ అంశంపై మాట్లాడానని, ఒప్పందం ప్రకారం అన్ని చర్యలు అమలయ్యేలా చూడాలని కోరినట్లు తెలిపారు. ఒప్పందంలో పేర్కొన్న చర్యలు అమలు కాకపోవడం వల్లే డంప్ యార్డ్ చుట్టుపక్కల ప్రాంతం విషవలయంగా మారింది. పరిస్థితి మూసీ కంటే అధ్వాన్నంగా తయారైంది అని ఈటల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చిన వెంటనే పలువురిని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఈటల తప్పుబట్టారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడితే అరెస్టులు చేయడం ద్వారా సమస్యను అణచివేయలేరని అన్నారు. సమస్యకు అరెస్టులు పరిష్కారం కాదు. ఉద్యమాలు నాకు కొత్త కాదు. కేసులు, జైళ్లు కూడా కొత్త కాదు. నా ఒక్కరిపైనే 200 కేసులు ఉన్నాయి. ప్రజల కోసం, ధర్మం కోసం, న్యాయం కోసం పోరాడటంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని పేర్కొన్నారు. ఆందోళన పేరుతో ఎక్కడా హింసకు, విధ్వంసానికి పాల్పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, ప్రజాశక్తితో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాశక్తి ముందు ఎవరూ పెద్దవారు కాదు. భయపడే వారినే భయపెడతారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. నేను పోరాటం మొదలుపెడితే వెనక్కి వెళ్లే వ్యక్తిని కాదు. పదవులు ఉంటాయి.. పోతాయి. కానీ మనం ప్రజల కోసం చేసిన పని మాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది అని ఈటల వ్యాఖ్యానించారు. జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా సమగ్ర ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని, అఖిలపక్షాలు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి భవిష్యత్ పోరాటానికి రూపకల్పన చేస్తామని ప్రకటించారు.

### సీఎం రేవంత్ రెడ్డికి ఈటల సూటి ప్రశ్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గతంలో జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి. గతంలో నువ్వు ఈ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేశావు. ప్రశ్నించే గొంతుకగా నిలిచావు. ఇప్పుడు నువ్వే సమస్యను పరిష్కరించే స్థానంలో ఉన్నావు. ఇక తాత్సారం చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలి అని డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ డంప్ యార్డ్ సమస్యను పార్లమెంట్‌లోనూ ప్రస్తావిస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యం, జీవించే హక్కు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఈ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షిస్తానని తెలిపారు. జవహర్‌నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఉద్యమానికి రూపకల్పన చేద్దాం. అక్కడి నుంచి డంప్ యార్డ్‌ను తొలగించే వరకు ఆగేది లేదు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేంత వరకు నేను మీ వెంటే ఉంటాను అంటూ అఖిలపక్ష, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలకు ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు.



## అయ్యగారి చెరువు మట్టిని అక్రమ వెంచర్లకు తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- అక్రమంగా తరలించిన మట్టిని సీజ్ చేసి పేద రైతుల పొలాలకు ఉచితంగా అందించాలి.. బూడిద గణేష్.. గొర్రెంకల సురేష్ డిమాండ్

**మంథని, జూలై-15 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు సుందరీకరణ పనుల అనంతరం చెరువులోని మట్టిని అక్రమంగా వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తూ ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు విడుదల చేసిన ప్రకటనలో సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఈ అక్రమాలను చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న చందంగా అయ్యగారి చెరువు మట్టి అక్రమ వెంచర్ల పాలవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత కొందరు మట్టి మాఫియా వ్యక్తులు జేసీబీలను ఉపయోగించి ప్రధాన రహదారి గుండా ట్రాక్టర్లలో వందలాది లోడ్ల మట్టిని అక్రమంగా వెంచర్లు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో సంబంధిత కాంట్రాక్టర్ లక్షలాది రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మరోవైపు సామాన్య రైతులు తమ వ్యవసాయ భూముల అభివృద్ధి కోసం చెరువు మట్టి ఇవ్వాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. పేద రైతులకు తట్టెడు మట్టి కూడా తీయనివ్వని అధికారులు, వందలాది ట్రాక్టర్లలో అక్రమంగా మట్టిని వెంచర్లకు తరలించడాన్ని ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. వ్యవసాయ భూమి పేరిట నిబంధనలు ఉల్లంఘించి అక్రమ వెంచర్లలో డంప్ చేసిన మట్టి కుప్పలను అధికారులు వెంటనే సీజ్ చేయాలని, ఆ మట్టిని పేద, చిన్నకారు రైతుల వ్యవసాయ పొలాలకు ఉచితంగా తరలించి అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తిని కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకునేలా అనుమతించకుండా, అక్రమాలకు పాల్పడిన మట్టి మాఫియా, సంబంధిత కాంట్రాక్టర్లు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజల ఆస్తిని ప్రజలకే ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 15**

ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మద్దికల్ గ్రామంలో మొత్తం 853 సర్వే నంబర్లలో 4 వేల 810 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉందని, ముగ్గురు లైసెన్స్డ్ సర్వేయర్లు, ఒక సర్వేయర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రీ-సర్వే పనులకు రైతులు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉండదని, స్పష్టమైన వివరాలతో నక్షా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఆరెపల్లి గ్రామం, భీమారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులను వేగవంతం చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్‌ను తహసీల్దార్‌తో కలిసి పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వానికి అందించాల్సిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో సమాచార బోర్డుపై తప్పుడు ఫోన్ నెంబర్లు

### రోగులను అయోమయంలో నెడుతున్న అధికారుల నిర్లక్ష్యం

**నర్సంపేట,జూలై15, ప్రజా తీర్పు ప్రతినిధి**




నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల యొక్క బాధ్యతారాహిత్యం కారణంగా అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నర్సంపేట పాకాల రోడ్డు పరిధిలో ఉన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమాచార బోర్డుపై ఒక ఘోరమైన తప్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రోగుల సౌకర్యార్థం ఆసుపత్రిలో అందుబాటులో ఉండే డ్యూటీ వైద్యాధికారుల వివరాలు మరియు వారి సంప్రదింపు నంబర్లను నోటీస్ బోర్డుపై రాశారు. అయితే, అందులో అత్యవసర సేవలు అందించే వైద్యుల పేరు పక్కన కేవలం 9 అంకెలు మాత్రమే ఉన్న తప్పుడు మొబైల్ నెంబర్లను ప్రదర్శించారు. మొబైల్ నంబర్లు 10 అంకెలు ఉండాలనే కనీస జ్ఞానం లేకుండా సిబ్బంది ఈ బోర్డును సిద్ధం చేశారు. అలాగే ఇతర 10 అంకెలతో రాసిన నెంబర్ సైతం కలవడం లేదని పలువురు రోగులు స్పష్టం చేశారు.

### రోగుల ఆగ్రహం -- ప్రాణాలతో చెలగాటం!

"అత్యవసర సమయంలో రోగులు లేదా వారి బంధువులు సదరు వైద్యాధికారిని సంప్రదించడానికి ప్రయత్నిస్తే, ఆ నంబర్ కలవక తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు చర్యలు రోగుల ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉంది." ఇలాంటి తప్పుడు సమాచారం వల్ల రోగులు తప్పుదోవ పడుతున్నారని, సమాచారాన్ని బోర్డుపై రాసేటప్పుడు కనీసం సరిచూసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బోర్డుపై ఉన్న తప్పుడు నంబర్‌ను తొలగించి, సరైన 10 అంకెల ఫోన్ నంబర్‌ను అప్‌డేట్ చేయాలని రోగులు మరియు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కండి

- బిజెపి నేతలు రంగు భాస్కరాచారి, ఇనుగోండ నాగేశ్వర్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జులై 15**

ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ప్రజలను వంచించే ఎజెండాతో పాలన సాగిస్తోందని, రెండు పార్టీలు ఒక్కటేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తపల్లి సాయిరాం గార్డెన్లో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగు భాస్కరాచారి , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , పోరాటానికి సిద్ధం కావాలని , కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కార్యవర్గ సమావేశం లో ప్రధానంగా తిమ్మాపూర్ మండలం అభివృద్ధికి



ఆమడ దూరంలో ఉందని , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు తిమ్మాపూర్ మండల అభివృద్ధిని అధికారంలో ఉన్న ఏపార్టీ కూడా పట్టించుకోలేదని అన్నారు. నియోజకవర్గం దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టింది..

### తిమ్మాపూర్ మండల రాజకీయ తీర్మానం ప్రధాన డిమాండ్లు

తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన పంట కొనుగోలు కేంద్రాలను, అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డును మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి. కూరగాయల సాగులో కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, సబ్సిడీలను అందించాలి. ఎల్ఎండి పరిధిలోని ఫిలిగ్రీ ట్రైనింగ్ సెంటర్ ను వెంటనే వినియోగంలోకి తెచ్చి, కళాకారులకు ఉపాధి కల్పించాలి. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేలా, పారదర్శకమైన ఇసుక పాలసీని తీసుకురావాలి. మండలంలోని అవసరాలకు రూ. 1000 ధరకే ఇసుకను అందించాలి. ఎల్ఎండి కాలనీ సమీపంలో ఫిష్ మార్కెట్, చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి. ఎల్ఎండి కాలనీ పరిధిలోని ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాలి. దశాబ్దాలుగా ఆగిపోయిన పవర్ ప్రాజెక్ట్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. లేనిపక్షంలో భూములను రైతులకు తిరిగి అప్పగించాలి. మండల ప్రజల మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలి. ప్రమాదాలను నివారించేందుకు కరీంనగర్ హైదరాబాద్ రాజీవ్ రహదారిలో అలుగునూర్ నుండి గుండ్లపల్లి వరకు స్పీడ్ లిమిట్, స్టాపర్లు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలి."గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. గ్రామాల్లో నాణ్యమైన రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయి. గ్రామాల్లో ఈజీఎస్ పథకం కింద మంజూరైన భారీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లడమే లక్ష్యంగా బీజేపీ తిమ్మాపూర్ మండల శాఖ కార్యాచరణ ఉండబోతుందని మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి , జిల్లా ఈసీ మెంబర్ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి జి.తిరుపతిరెడ్డి గొల్లపల్లి సర్పంచ్ సౌజన్య కిషోర్ బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ఎలుకపల్లి స్వామి పటాకుల చొక్కయ్య బుర్ర శ్రీనివాస్ గౌడ్ జాడి రాజు

బోనాల మోహన్ ఓదెలు కిన్నెర అనిల్ చింతం లక్ష్మణ్ ప్రదీప్ రెడ్డి కన్నంసాయి కృష్ణ అజయ్ ప్రేమ్ చంద్ రాఘవరెడ్డి రామిడిమహేందర్ రెడ్డి శ్రీను సుగుణాకర్ ఓంకార్ వెంకటేష్ రాజు జక్కోజు అనిల్ సంపత్ రాజు లతోపాటు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరి ముత్యాల పోచమ్మ తల్లిని దర్శించుకున్న వెలిచాల రాజేందర్ రావు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)జూలై 15**

అనంతగిరి గ్రామంలోని ప్రసిద్ధ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించారు. ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణ ల నడుమ ప్రత్యేక అర్చన నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ పూజారులు వెలిచాల రాజేందర్ రావును శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. దర్శించుకున్నవారిలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**నిజాంసాగర్/ జులై 15 ( ప్రజా తీర్పు)**



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామానికి చెందిన జంజూరి దినేష్ (25), జంజూరి రమేష్ (27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై జె. శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తమ బంధువు జంజూరి శివయ్య దశదినకర్మకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసేందుకు ఇద్దరూ రమేష్ బైక్‌పై గోర్గల్ గ్రామం నుంచి పిట్లంకు వెళ్లారు. కొనుగోళ్లు పూర్తి చేసుకుని తిరిగి వస్తుండగా వడ్డేపల్లి గ్రామ శివారులోని ఎల్లారెడ్డి--పిట్లం ప్రధాన రహదారిపై మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో గుర్తుతెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న జంజూరి దినేష్ తీవ్ర గాయాలతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. వెనుక కూర్చున్న జంజూరి రమేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స కోసం తీసుకెళ్తుండగానే మార్గమధ్యంలో అతడు కూడా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో గోర్గల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు జంజూరి దినేష్ తండ్రి జంజూరి దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం గాలింపు చేపట్టినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు.



## అల్ఫోర్స్ పాఠశాలలో నమూనా ఎన్నికలు

**రామడుగు, జూలై 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో బుధవారం నమూనా ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ నైపుణ్యాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కూడా అలవర్చుకోవాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహనతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులను సరస్, లక్ష, తేజస్, ధ్రువ అనే నాలుగు హౌస్‌లుగా విభజించి, హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొన్న గోవిందారం పాఠశాల విద్యార్థి

### అభినంధించిన జిల్లా విద్యాధికారి రాములి

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూలై 15**

భీమారం మండలం గోవిందారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని చెల్ల నాగమణి ఒడిశా రాష్ట్రంలోని ఖ××ు భువనేశ్వర్‌లో మే 26 నుండి 31 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలలో ప్రాతినిధ్యం వహించినందుకు విద్యార్థిని మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ని జిల్లా విద్యాధికారి రాము అభినందించారు . విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ౹ా=ుఖూ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బేస్ బాల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా బేస్ బాల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల గంగాధర్, గోవిందారమ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్ఫాక్ హుస్సేన్ మరియు వ్యాయమ ఉపాధ్యాయులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

- ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి
- కేజీబీవీలో లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపెల్లి ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్య, విద్యా అవగాహన సదస్సు
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి లయన్స్ క్లబ్ నిరంతర తోడ్పాటు: ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) జూలై 15**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమో, శారీరక మరియు మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, ఈ రెండూ సమపాళ్లలో ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ ) ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపెల్లి ఆధ్వర్యంలో విద్యార్థినుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తుపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి దాదాపు రెండు గంటల పాటు విద్యార్థినులతో ఎంతో ఆత్మీయంగా ముఖాముఖి (ఇంటరాక్ట్) మాట్లాడారు. చదువులో రాణించడానికి ఒత్తిడిని ఎలా జయించాలి, జ్ఞాపకశక్తిని ఎలా పెంపొందించుకోవాలి, కౌమార దశలో ఎదురయ్యే శారీరక మార్పులు-ఆరోగ్య సమస్యలపై విద్యార్థినులకు ఎంతో సరళంగా, అద్భుతంగా వివరించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పోషకాహారం తీసుకుంటూ లక్ష్యాల వైపు ఎలా అడుగులు వేయాలో దిశానిర్దేశం చేస్తూ విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు.

**సేవే మార్గం.. విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం:**

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ మాట్లాడుతూ.. "వీ సర్వ్" (సేవే పరమావధి) అనే ఏకైక నినాదంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పనిచేస్తోందని గుర్తుచేశారు. సమాజానికి సేవ చేయడంలో, ముఖ్యంగా మన రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఎల్లప్పుడూ ముందుంటుందని గర్వంగా ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, మౌలిక వసతుల కల్పనకు తమ క్లబ్ తరఫున నిరంతరం తోడ్పాటునందిస్తామని భరోసా ఇచ్చారు. ఇంతటి మంచి కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ గారికి, ఇన్చార్జి ప్రిన్సిపల్ భానుప్రియ, శైలజ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, పాస్ట్ ప్రెసిడెంట్ ముసుకు కరుణాకర్ రెడ్డి, పాస్ట్ కార్యదర్శి సాయిని నరహరి, ఇతర క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా బాధితులు పోలీస్ అక్కతో సమస్యలు చెప్పుకోవచ్చు

- సూర్యాపేట జిల్లా పోలీస్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 15**

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీసుల, జిల్లా షీ టీం పోలీసుల అధ్వర్యంలో మండల పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో గల తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయం నందు పోలీస్ అక్క అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించి మహిళల, బాలికల భద్రతలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, రక్షణ చట్టాల గురించి, పోలీసు అక్క సేవలను గురించి వివరించారు. అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వేధింపులకు గురవుతున్న బాలికలు మహిళలకు మెరుగైన సహాయ సహకారాలు అందించడం మెరుగైన భద్రత కల్పించడం పోలీసు అక్క ముఖ్య ఉద్దేశ్యం అని దీని కోసమే రాష్ట్ర పోలీస్ శాఖ ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది అన్నారు. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక మహిళా పోలీస్ అధికారిని పోలీస్ అక్కగా నియమించడం జరిగినది. ఈ పోలీస్ అక్క మహిళలకు బాలికలకు సొంత అక్క లాగా వారి సమస్యలను విని సమస్యల పరిష్కారానికి కావలసిన సహకారాలు అందించడం చట్టపరంగా చర్యలు తీసుకోవడం లాంటివి చేస్తారు అన్నారు. మహిళలు మరియు బాలికలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలను ఒక కుటుంబ సభ్యురాలికి చెప్పుకున్నట్లుగా వీరికి వివరించవచ్చు. ఆపదలో ఉన్న వారికి, వేధింపులకు గురవుతున్న వారికి చట్టపరమైన సహకారం అందించి, వారికి అండగా నిలవడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మహిళల రక్షణలో ఇప్పటివరకు షీ టీమ్స్ భరోసా సిబ్బంది పనిచేస్తున్నారని ఇకనుండి పోలీస్ అక్క సేవలు అందిస్తుందని తెలిపినారు. పోలీస్ అక్క కార్యక్రమం కు సంభందించి పోలీసు కళాబృందం వారు పాటా ఆట లతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్ఐ అనిల్ రెడ్డి, షీ టీం ఎస్ఐ నీలిమ, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల, విద్యార్థినుల పాల్గొన్నారు.

## రూ.6.7 లక్షల కోట్లు ఫట్.. ఒక్కరోజే 25 శాతం పడిపోయిన ఐబీఎం షేర్ విలువ

అమెరికాకు చెందిన బహుళజాతి టెక్నాలజీ దిగ్గజం ఐబీఎం (ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్) షేర్లు కుప్పకూలాయి. మంగళవారం ఏకంగా 25 శాతం పడిపోయాయి. దీంతో ఈ ఒక్కరోజే సంస్థ మార్కెట్ విలువ 70 బిలియన్ డాలర్ల (రూ.6.7 లక్షల కోట్లు)దాకా ఆవిరైపోయింది. గడిచిన 58 ఏండ్లలో ఈ స్థాయిలో నష్టపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికానికిగాను కంపెనీ ప్రకటించిన ఆర్థిక ఫలితాలు నిరుత్సాహకరంగా ఉండటమే ఈ భీకర నష్టాలకు కారణమని బ్లూంబర్గ్ నివేదిక చెప్తున్నది. 1911లో ప్రారంభమైన ఐబీఎం ఆదాయం.. జూన్‌తో ముగిసిన 3 నెలల్లో ఏమాత్రం అంచనాలను అందుకోకుండా కేవలం 1 శాతం పెరిగి 17.2 బిలియన్ డాలర్లకు పరిమితమైంది.



## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి
- కస్తూరిబా విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**(రవీందర్, ప్రజాతీర్పు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్) జులై 15**

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. బుధవారం సాయంత్రం హుస్నాబాద్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేయాలని, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారుల ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వంట గదిలో అన్నం, అల్చింతకాయ కూర, సాంబారు, పెరుగు, గోంగూర పచ్చడి లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేస్తూ చేసిన వంటలకు, ఇచ్చిన సరుకులు కూరగాయలను ఆరా తీశారు. రిజిస్టర్లో రాసిన వాటికి చేసిన కూర పరిమాణం కొలత వేసి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం కొలత ప్రకారం సరుకులు తీసుకోవాలని, కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, చేసిన ప్రతి వంటకం నాణ్యతగా, రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు. సీసీ కెమెరా తనిఖీ చేయగా, సరిగ్గా పని చేయట్లేదని ఎట్టి పరిస్థితిలో సీసీ కెమెరాలు కేజీబీవీ ప్రాంగణ మొత్తం ఎల్లప్పుడు నిఘా ఉంచేలా సీసీ కెమెరాలు పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, మధ్యాహ్నం ఏం తిన్నారనీ ఆప్యాయంగా పలకరించారు. కోతుల బెడద ఉందని, అన్నం పప్పు సాంబార్ తో తిన్నామని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. స్టోర్ రూమ్ లో వంటకు సరుకులు విద్యార్థుల సమక్షంలో కొలత వెయ్యాలని, చదువు, భోజనం వసతి విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ఎస్ఓ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ షేర్ల నుంచి లభించిన మద్దతుతోపాటు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు ఆశాజనకంగా ఉంటాయన్న అంచనాతో ఫెడరల్ రిజర్వు దూకుడుతో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటం మదుపర్లలో విశ్వాసాన్ని పెంచింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇంట్రాడేలో 600 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 130.49 పాయింట్లు లాభపడి 77,185.43 వద్ద స్థిరపడింది.

# సూర్యాపేటకు రైల్వేను సాధించే వరకు పోరాటం కొనసాగాలి: డాక్టర్ రామ్మూర్తి యాదవ్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 15**



సూర్యాపేట ఎంతో కీలకమైన నగరం అయినప్పటికిని రైల్వే లైన్ లేకపోవడం ఎంతో విచారకరమని రైల్వే సాధించేందుకు తప్పనిసరిగా నిరంతర పోరాటం అవసరమని ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్,,డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేటలో రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట చుట్టూ అనేక రైల్వే లైన్ ఉన్నాయని అటు ఖమ్మం నుండి కానీ నల్లగొండ నుండి గాని మిర్యాలగూడ నుండి గాని చిట్యాల నుండి గాని లేదా జనగామ నుండి గాని రైల్వే లైన్ తీయాలని ఎంతో కాలంగా సూర్యాపేట ప్రజలు అడుగుతూ వచ్చారని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలోనే ఉద్యమాల అవసరాలు ఏర్పడతాయని ఈ ఉద్యమం ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు తీసుకొని ఈ కార్యాలయం ద్వారా ప్రజలను చైతన్యపరిచి బలమైన ఉద్యమాలు నిర్మించి సూర్యాపేట రైల్వే సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు రాజకీయాలకు అతీతంగా సూర్యాపేటకు రైలు సాధించేందుకు సహకరించాలని కోరారు. సూర్యాపేట రైలు సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట ప్రాధాన్యతను వివరించి రైల్వే లైన్ కోసం అడగాలని ఆయన కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రైల్వే సాధన సమితి అధ్యక్షులు దేగల జనార్ధన్ మాట్లాడుతూ రైల్వే సాధన కోసం రాజకీయ పార్టీల సంఘీభావం కోరుతూ మొత్తం పౌర సమాజాన్ని మేల్కొల్పాలని తాము భావిస్తున్నట్టుగా ప్రకటించారు. రైల్వే ఉద్యమాలను రాజకీయాలకతీతంగా నిర్వహిస్తూ రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతూనే పౌర సమాజం ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. రైలు కోసం జరుగుతున్న పోరాటంలో పెత్తనం కోసం పాకులాడ టం మంచిది కాదని ఐక్య ఉద్యమాలకు సహకరించాలని ప్రజలను సమీకరించే పెద్ద పనిలో అందరం కార్యకర్తల మేనని ఆయన అన్నారు ఉద్యమ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రజా వైద్యులు రైల్వే సాధన సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ కే రంగారెడ్డి, రైల్వే సాధన సమితి సలహాదారులు లింగంపల్లి భద్రయ్య, రైల్వే సాధన సమితి కో కన్వీనర్ రాచూరి ప్రతాప్ ప్రముఖ సామాజిక ఉద్యమకారులు చింతలపాటి చిన్న శ్రీరాములు, నీలా శ్రీనివాస్, ఎల్ఐసి జిల్లా నాయకులు గడ్డం వెంకన్న, సిపిఐ ఎంఎల్ నాయకులు కారింగుల వెంకన్న, వెంకట్ యాదవ్, టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, రైల్వే సాధన కోసం కృషి చేసిన ఆమనగంటి సైదులు మాట్లాడారు. బుద్ధ సత్యనారాయణ, ఎర్ర అఖిల్, మన్నెం యాదగిరి, నల్లపాటి అప్పారావు బయ్యా మల్లికార్జున్, కోడి వెంకటయ్య, పోతురాజు నరసయ్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరీస్‌పై గురి.. నేడు భారత్, ఇంగ్లండ్ రెండో వన్డే

**సిరీస్‌పై గురి.. నేడు భారత్, ఇంగ్లండ్ రెండో వన్డే వరుస ఓటముల అనంతరం ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో ఆతిథ్య జట్టును ఓడించి మళ్లీ గెలుపుబాట పట్టిన టీమిండియా.. వన్డే సిరీస్‌పై గురి పెట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం కార్డిఫ్ వేదికగా రెండో వన్డే జరుగుతుంది. మొదటి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లోనూ రాణించి బ్రూక్ సేనను చిత్తుచేసిన మెన్ ఇన్ బ్లూ.. కార్డిఫ్‌లోనూ అదే జోరును కొనసాగించాలనే పట్టుదలతో ఉంది.**

### సాయంత్రం 5.30 గం. నుంచి సోనీ స్పోర్ట్స్‌లో



కార్డిఫ్ : వరుస ఓటముల అనంతరం ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో ఆతిథ్య జట్టును ఓడించి మళ్లీ గెలుపుబాట పట్టిన టీమిండియా.. వన్డే సిరీస్‌పై గురి పెట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం కార్డిఫ్ వేదికగా రెండో వన్డే జరుగుతుంది. మొదటి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లోనూ రాణించి బ్రూక్ సేనను చిత్తుచేసిన మెన్ ఇన్ బ్లూ.. కార్డిఫ్‌లోనూ అదే జోరును కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. అయితే బర్మింగ్‌హామ్‌లో సీనియర్ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీ ద్వయం ఆశించిన మేర రాణించకపోవడంతో రెండో మ్యాచ్‌లో వారు సత్తాచాటాలని మేనేజ్‌మెంట్ ఆశిస్తున్నది. ఈ ఇద్దరిలో కోహ్లీతో పోలిస్తే రోహిత్ కాస్త వెనుకబడి ఉండటం ఆందోళన కల్గించేదే. నిరుడు అక్టోబర్ నుంచి 13 వన్డేలు ఆడిన హిట్‌మ్యాన్.. 46.91 సగటుతో 563 రన్స్ చేయగా కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 77.62 సగటుతో 621 రన్స్ సాధించాడు. 2027 వన్డే ప్రపంచకప్ దృష్ట్యా రోహిత్ ఫామ్‌ను అందుకోవడం అత్యావశ్యకం. ఇక ఫస్ట్ వన్డేలో కాలి గాయంతో ఇబ్బందిపడి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన కెప్టెన్ గిల్.. పూర్తి ఫిట్‌గా ఉన్నాడని, అతడు రెండో వన్డే ఆడతాడని జట్టు వర్గాలు తెలిపాయి. శ్రేయస్ కూడా ఫామ్‌లో ఉండగా రాహుల్ గత మ్యాచ్‌లో నిరాశపరిచినా లోయరార్డర్‌లో ఆల్‌రౌండర్లు వాషింగ్టన్, అక్షర్ అద్భుత పోరాటపటిమతో ఎడ్జ్‌బాస్టన్‌లో జట్టును గెలిపించడం జట్టుకు శుభసూచకం. బ్యాటింగ్ విభాగం పటిష్టంగా ఉండగా బుమ్రా చేరికతో బలోపేతమైన బౌలింగ్ యూనిట్ మరోసారి స్థాయికి తగ్గ ప్రదర్శన చేస్తే ఇంగ్లండ్‌ను బోల్తా కొట్టించడం పెద్ద కష్టమేమీ కాదు. కొత్తబంతితో గుర్నూర్ బ్రార్, మధ్య ఓవర్లలో ప్రసిద్ధ్ ఆకట్టుకున్నారు. రెండో వన్డేలోనూ బౌలర్లు దీనిని కొనసాగించాలని గిల్ సేన భావిస్తున్నది. ఇక ఆల్‌రౌండర్ కోటాలో శివమ్ దూబేను తీసుకుంటే కుల్‌దీప్ మరోసారి బెంచ్‌కే పరిమితం కావొచ్చు. మరోవైపు తొలి వన్డేలో ఓడిన ఇంగ్లిష్ జట్టు.. కార్డిఫ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నది.

# ఫ్రాన్స్ ఖేల్ ఖతం.. సెమీస్‌లో స్పెయిన్ విజయం

ఫ్రాన్స్ ఖేల్ ఖతం.. సెమీస్‌లో స్పెయిన్ విజయం ఫిఫా ప్రపంచకప్‌లో అప్రతిహాత విజయాలతో టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచిన ఫ్రాన్స్ పోరాటం సెమీస్‌లోనే ముగిసింది. టోర్నీలో రెండు అత్యంత బలమైన జట్ల మధ్య జరిగిన కీలకపోరులో గత ఎడిషన్ రన్నరప్‌పై మాజీ చాంపియన్ స్పెయిన్‌దే పైచేయి అయింది. ఇరుజట్ల నడుమ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున డల్లాస్ స్టేడియంలో జరిగిన పోరులో స్పెయిన్..

### 16 ఏండ్ల తర్వాత ఫిఫా ఫైనల్స్‌కు ఎంబాపె జట్టు జైత్రయాత్రకు బ్రేక్





అర్లింగ్టన్ (టెక్సాస్) : ఫిఫా ప్రపంచకప్‌లో అప్రతిహాత విజయాలతో టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచిన ఫ్రాన్స్ పోరాటం సెమీస్‌లోనే ముగిసింది. టోర్నీలో రెండు అత్యంత బలమైన జట్ల మధ్య జరిగిన కీలకపోరులో గత ఎడిషన్ రన్నరప్‌పై మాజీ చాంపియన్ స్పెయిన్‌దే పైచేయి అయింది. ఇరుజట్ల నడుమ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున డల్లాస్ స్టేడియంలో జరిగిన పోరులో స్పెయిన్.. 2-0తో ఫ్రాన్స్‌ను ఓడించి 16 ఏండ్ల తర్వాత ఈ టోర్నీ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. వరుసగా మూడోసారి ఫైనల్ చేరి ట్రోఫీని దక్కించుకోవాలనే లక్ష్యంతో దిగిన ఎంబాపె సేనకు చెక్ పెడుతూ మికేల్ ఓయర్జబల్ (22వ నిమిషంలో), పెడ్రో పోరో (58వ) చెరో గోల్‌తో స్పెయిన్‌ను 2010 తర్వాత తొలిసారి ఫైనల్ చేర్చడంలో కీలకపాత్ర పోషించారు. టైటిల్ పోరులో స్పెయిన్.. అర్జెంటీనా, ఇంగ్లండ్ మధ్య జరిగే రెండో సెమీస్ విజేతతో ఈనెల 20న అమీతుమీ తేల్చుకోనుండగా.. ఇదే పోరులో ఓడిన జట్టుతో మూడో స్థానం కోసం జరిగే పోరులో ఫ్రాన్స్ తలపడనుంది.

### సెకండాఫ్‌లోనూ పైచేయి..

తొలి సగం మ్యాచ్‌ను తమ నియంత్రణలోనే ఉంచుకున్న స్పెయిన్.. సెకండాఫ్‌లోనూ అదే జోష్‌లో ఆడింది. బంతిపై నియంత్రణ కోసం ఇరుజట్ల మిడ్‌ఫీల్డర్లు వీరోచితంగా పోరాడారు. స్పెయిన్ తరఫున రొడ్రి, పెడ్రి, ఒల్మో బంతిని తమ కంట్రోల్‌లో ఉంచుకుంటూనే సహచరులకు పాస్‌లు అందిస్తూ ప్రత్యర్థిపై పదేపదే దాడులకు దిగి పటిష్టమైన ఫ్రాన్స్ డిఫెన్స్‌ను ఛేదించారు. 58వ నిమిషంలో ఒల్మో పాస్‌ను అందుకున్న పోరో.. ఫ్రాన్స్ గోల్‌కీపర్‌ను బోల్తాకొట్టిస్తూ బాక్స్ సమీపం నుంచి గోల్ కొట్టి స్పెయిన్‌ను 2-0తో తిరుగులేని స్థితిలో నిలిపాడు. ఆ తర్వాత పోరు ఏకపక్షమే అయింది. 2010 చాంపియన్ స్వేచ్ఛగా ఆడగా ఎంబాపె సేన మాత్రం ఒత్తిడిలోకి కూరుకుపోయి పేలవ ఆటతీరుతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. గోల్స్ కోసం ఎంతగా యత్నించినా స్పెయిన్ డిఫెన్స్‌కు తోడు సైమన్ కట్టిన గోడను బద్దలుకొట్టలేకపోయింది.

### గోల్ కొట్టే ఛాన్స్ ఇవ్వలె..

బలాబలాల పరంగా చూస్తే పేపర్‌పై ఇరు జట్లూ సమఉజ్జీలుగానే కనిపించినా టోర్నీలో ఫ్రెంచ్ ఎటాకింగ్‌ను సమర్థవంతంగా అడ్డుకోవడంలో స్పెయిన్ వందకు రెండు వందల శాతం విజయవంతమైంది. మ్యాచ్‌కు ముందు ఇరుజట్ల మధ్య హోరాహోరీ పోరు తప్పదని భావించినా ఫీల్డ్‌లో ఆ భావనేమీ కనిపించలేదు. స్టార్ స్ట్రైకర్ ఎంబాపెతో పాటు ఉస్మాన్ డెంబెలె, మైకేల్ ఒలిస్‌ను అడ్డుకోవడమే కాదు.. వారికి బంతిపై పట్టు చిక్కకుండా చేయడంలో స్పెయిన్ రక్షణశ్రేణి సక్సెస్ అయింది. ఈ మెగా టోర్నీ ఆసాంతం దాదాపు మ్యాచ్‌కు ఒక్కటైనా గోల్ చేసి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానాన నిలిచిన కెప్టెన్ ఎంబాపె.. సెమీస్‌లో మాత్రం తన ప్రభావం చూపించలేకపోయాడు. ఆట ఆరంభం నుంచే బంతిని తమ ఆధిపత్యంలోకి తీసుకోడానికి రెండు జట్లు తీవ్రంగా యత్నించినా స్పెయిన్ మిడ్‌ఫీల్డర్లు మాత్రం ప్రత్యర్థి ప్లేయర్లు తమ గోల్‌పోస్ట్ సమీపంలోకి రాకుండా అడ్డుకోవడంలో సఫలమయ్యారు. టోర్నీలో ప్రత్యర్థులకు ఒక్కటంటే ఒకే గోల్ ఇచ్చుకున్న ఆ జట్టు.. ఫ్రాన్స్‌నూ సమర్థవం తంగా అడ్డుకుంది. ఆట 22వ నిమిషంలో యమాల్‌కు లుకాస్ డిగ్నె అడ్డు తగలడంతో లభించిన పెనాల్టీని స్పెయిన్ సద్వినియోగం చేసుకుంది. ఓయర్జబల్.. పెనాల్టీని గోల్‌గా మలిచి తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత ఫ్రాన్స్ మరింత ధాటిగా కౌంటర్ ఎటాక్‌కు దిగినా స్పెయిన్ డిఫెన్స్‌ను ఛేదించలేకపోయింది. ఒకవైపు ఎంబాపె, మరోవైపు డెంబెలె ఉన్నా వారి చెంతకు బంతి వచ్చింది తక్కువే. వాటిని కూడా గోల్స్‌గా మలచడంలో ఈ స్టార్ స్ట్రైకర్లు విఫలమయ్యారు. డెంబెలె 32వ నిమిషంలో తనకు లభించిన ఫ్రీకిక్‌ను స్పెయిన్ గోల్‌కీపర్ సైమన్ అడ్డుకోగా కొద్దిసేపటికే ఎంబాపె గోల్ కొట్టేందుకు యత్నించినా అతడికీ నిరాశే ఎదురైంది. దీంతో తొలి 45 ని.కు తోడు స్టాపేజ్ టైమ్‌లోనూ ఫ్రాన్స్ గోల్స్ లేకుండానే బ్రేక్‌కు వెళ్లింది.

## నాటిన మొక్కలు ధ్వంసం... ప్రజావాణిలో ఫిర్యాదుతో వెలసిన గుంతలు

- సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**(రవీందర్, ప్రజాతీర్పు, హుస్నాబాద్) జులై 15**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ధ్వంసం కావడంతో గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో మరుసటిరోజే తొలగించిన స్థానంలో గుంతలు వెలిశాయి. వివరాల్లోకి వెళ్తే... సుమారు 2,000 మొక్కలు మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కరీంనగర్ జిల్లా కలెక్టర్ నెల రోజుల క్రితం ఈతతో పాటు ఇతర మొక్కలు నాటారు. దీంతో కొన్ని రోజులకే ధ్వంసమయ్యాయనే ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటన సర్పంచ్ ఆల్లపు సంపత్ నిర్లక్ష్యం వల్ల జరిగిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొల్లిపాక వేణు సోమవారం కరీంనగర్ ప్రజావాణిలో సంబంధిత అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ప్రజాధనంతో నాటిన మొక్కలను జేసీబీతో తొలగించి తగలబెట్టారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, ఫిర్యాదు చేసిన మరుసటి రోజే ఉదయం సుమారు గం.8 నుంచి తొలగించిన మొక్కల ప్రాంతంలో తిరిగి జేసీబీతో గుంతలు తవ్విస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరమే ఈ చర్యలు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## కెప్టెన్సీకి నేను సిద్ధం



ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు దారుణ వైఫల్యం అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌పై వేటు వేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 37 ఏండ్ల హర్మన్‌ప్రీత్ నుంచి సారథ్య పగ్గాలను అందుకునేందుకు తాను రెడీగా ఉన్నానని ఆమె తెలిపింది. ఒక వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్మృతిని ఇదే ప్రశ్న అడుగగా.. 'అవును. నేను సిద్ధంగా ఉన్నాను' అని చెప్పడం చర్చనీయాంశమైంది. హర్మన్ గైర్హాజరీలో 18 టీ20లు, నాలుగు వన్డేల్లో జట్టును మంధాన నడిపించింది. రెండు ఫార్మాట్లలోనూ 15 మ్యాచ్‌ల్లో టీమ్‌ను గెలిపించింది.

## మరింత రసవత్తరంగా ఐసీసీ టోర్నీలు.. వన్డేల్లో మూడు దశల్లో మ్యాచ్‌లు

వచ్చే ఏడాది జరుగబోయే వన్డే ప్రపంచకప్‌తో పాటు 2028లో నిర్వహించనున్న టీ20 వరల్డ్‌కప్ పోటీలను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఐసీసీ ఈ టోర్నీల్లో సమూల మార్పులు చేసింది. వన్డే వరల్డ్‌కప్‌ను మూడు దశల్లో, పొట్టి పోరులో కొత్తగా సూపర్-10ను విస్తరించనున్నట్టు ఈ మేరకు ఎడిన్‌బర్గ్‌లో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం 14 జట్లు పాల్గొనబోయే వన్డే ప్రపంచకప్‌లో 12-14 మధ్య ర్యాంకు ఉన్న 3 జట్లు ముందుగా 'సూపర్ సిరీస్' అనే తొలిరౌండ్ మ్యాచ్‌లు ఆడతాయి. అందులో అగ్రస్థానాన నిలిచిన జట్టు మాత్రమే ముందంజ వేస్తుంది. రెండో దశలో 12 జట్లు రెండు గ్రూపులుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి టాప్-3 జట్లతో పాటు రెండు గ్రూపుల్లోని తర్వాతి బెస్ట్ టీమ్ 'సూపర్ 7' స్టేజ్‌కు చేరుతుంది. ఈ దశలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు వెళ్తాయి. టీ20ల విషయానికొస్తే.. గతంలో నిర్వహించిన సూపర్-8కు బదులు కొత్తగా సూపర్-10ను చేర్చారు. 20 జట్లు తలపడే ఈ టోర్నీలో నాలుగేసి జట్లు ఐదు గ్రూపులుగా విడిపోయి మ్యాచ్‌లు ఆడుతాయి.



## 'రాజా ది రాజా' చాలా ప్యాషన్ తో తీసిన సినిమా.. ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారు: హీరో రుత్విక్

'రాజా ది రాజా' చాలా ప్యాషన్ తో తీసిన సినిమా అని, మంచి యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని హీరో రుత్విక్ పేర్కొన్నాడు. ఈ సినిమా విజువల్, మ్యూజికల్‌గా చాలా అద్భుతంగా వచ్చిందని, ఖచ్చితంగా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నాడీ యంగ్ హీరో. రుత్విక్, విశాఖ ధిమాన్ జంటగా నటించిన 'రాజా ది రాజా' చిత్రం థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. అనిల్ బోయిడపు దర్శకత్వంలో రూపొందిన ఈ పీరియాడిక్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్, ప్రేమ, వినోదం, యూత్ కు సంబంధించిన భావోద్వేగాల కలయికతో ఆకట్టుకోనుంది. బృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌పై కె. నిహారిక దాసరి నిర్మించిన ఈ చిత్రాన్ని కె. శ్రీలత రెడ్డి సమర్పిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సినిమా భారీ స్థాయిలో జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హీరో రుత్విక్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. అదే సమయంలో కొంచెం టెన్షన్ కూడా ఉంది. ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాను. నా కల ఇప్పుడు నెరవేరబోతోంది. ప్రేక్షకులు ఈ సినిమాను ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే ఆసక్తి, టెన్షన్ రెండూ ఉన్నాయి. ఈ ప్రయాణంలో దాదాపు ప్రతి విభాగం నుంచి ఎంతో నేర్చుకున్నాను. పూర్తిగా మొదటి నుంచి ప్రారంభించాను. ఈ మొత్తం ప్రయాణం నాకు ఒక గొప్ప అనుభవంలా అనిపించింది. నా క్రాఫ్ట్‌పై, కథపై ఉన్న నమ్మకంతో, చాలా పాజిటివ్ వైబ్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నా క్రాఫ్ట్‌పై నాకు ఉన్న గౌరవం, నమ్మకం ప్రేక్షకుల ఆదరణను తప్పకుండా తీసుకొస్తుందని నమ్ముతున్నాను.






## జక్కనతో 14 నెలల ప్రయాణం.. స్లో మోషన్ జంప్స్.. 'వారణాసి' సీక్రెట్స్ లీక్ చేసిన ప్రియాంక!

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న భారీ విజువల్ వండర్ 'వారణాసి'. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో, చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా చేసిన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్ కోసం గత 14 నెలలుగా పనిచేస్తున్నట్లు తెలిపిన ఆమె, రాజమౌళి ప్రతి సన్నివేశాన్ని ఎంతో క్లారిటీతో, పకడ్బందీగా తెరకెక్కిస్తారని కొనియాడారు. ఈ సినిమా కోసం తాను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ కూడా చేసినట్లు పేర్కొంటూ, అంతకు మించి వివరాలను మాత్రం ప్రస్తుతానికి వెల్లడించలేనని తెలిపారు. అయితే ప్రియాంక చేసిన ఈ స్లో మోషన్ జంప్స్ ఏ యాక్షన్ సీక్వెన్స్‌లో భాగం అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020